1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం | సెప్టెంబర్ 09, 2023 | www.navatelangana.com

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-చండూరు



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గట్టుప్పల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వల్లనే విద్యార్థి భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. విద్యార్థులను చక్కదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ ఎమ్మార్వో లావణ్య, చండూరు మండల ఎంఈఓ గురువరరావు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస్ టెక్నో హైస్కూల్‌లో రోబోటిక్స్ వర్క్ షాప్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని అభ్యాస్ టెక్నో హైస్కూల్ విద్యార్థులకు సైన్సు పట్ల అవగాహన, మేధో శక్తిని పెంపొందించేందుకు ఆధునిక సమాజంలో పెరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ వంటి అంశాలపై మూడు రోజులు పాటు పూర్తిస్థాయి వర్క్ షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రోబోట్లు పనిచేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించడమే కాకుండా, విద్యార్థులకు మదర్ బోర్డ్స్, ఇతర అత్యవసర రిమోట్ సెన్సార్ కిట్స్ వంటివి అందజేసి విద్యార్థులు స్వయంగా వస్తువులను తయారు చేసే విధంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చారని అభ్యాస్ టెక్నో హైస్కూల్ కరస్పాండెంట్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు సైన్స్ అంశాలు, సమాజంలో ఆధునికంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతి విజ్ఞానం పట్ల తగిన శిక్షణ, పరిజ్ఞానం అందించడం ద్వారా భవిష్యత్తులో వారు సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవడానికి, జీవిత గమ్యాన్ని చేరుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోట్ లివ్ సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

11 నుంచి అంగన్‌వాడీల సమ్మె

•మూత పడనున్న అనుముల ప్రాజెక్టు అంగన్‌వాడీ కేంద్రాలు •అదనపు పనులతో ఇబ్బందులుపడుతున్న టీచర్లు •459 మంది టీచర్లు, ఆయాలు సమ్మెబాట

నవతెలంగాణ-పెద్దవూర

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మెకు సిద్ధమవుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన రిటైర్మెంట్ పాలసీ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న యూనియన్ నేతలు విధులు బహిష్కరించి ఉద్యమానికి ఉపక్రమిస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చింది. సమ్మె తేదీ కంటే ముందుగానే డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ల చిట్టాను సమర్పించింది.

అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో

అనుముల ప్రాజెక్టు పరిధిలో మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 229, మినీ 26 మొత్తం 255 కేంద్రాలు ఉన్నాయి. అందులో గర్భిణులు 1484, బాలింతలు 1370, చిన్నారులు 10,670, మొత్తం 13,524 మంది లబ్దిదారులు ఉన్నారు. మొత్తం టీచర్లు 229 మంది, మినీ అంగన్‌వాడీ టీచర్లు 26 మంది, ఆయాలు 229 మంది, టీచర్లు, ఆయాలు మొత్తం 458 మంది పని చేస్తున్నారు. వీరంతా చర్చలకు

విరుద్ధంగా సమ్మె బాట పడితే లబ్ధిదారుల పరిస్థితి ఏమిటి? వారికి కేంద్రాలలో పౌష్టికాహారం ఎలా అందుతుంది. దీంతో అంగన్‌వాడీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. అందుకే పాలకులు స్పందించాలి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవీ విరమణ ప్యాకేజి

రిటైర్మెంట్ పాలసీ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు సంబంధించి పదవీ విరమణ ప్యాకేజీని ప్రకటించింది. 65 ఏళ్ల వయసును రిటైర్మెంట్ ఏజ్‌గా ఖరారు చేసిన ప్రభుత్వం, పదవీ విరమణ పొందిన టీచర్‌కు రూ.లక్ష, హెల్పర్‌కు రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. రిటైర్మెంట్ అయిన వెంటనే టీచర్ లేదా హెల్పర్‌కు ఆసరా పెన్షన్ జారీ చేయనుంది. ఇందుకు సంబంధించిన ఫైల్‌పై ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు గతవారం సంతకం చేయగా అతి త్వరలో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రకటించారు. ప్రభుత్వం



తీసుకున్న నిర్ణయం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల డిమాండ్‌కు పూర్తి విరుద్ధంగా ఉందంటూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్లు ధ్వజమెత్తుతున్నాయి.

హామీలకు చర్చలకు పొంతన లేదు

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల డిమాండ్లపై గత నెలలో మంత్రి సత్యవతి రాథోడ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నేతలు పలు డిమాండ్లు మంత్రి ముందు ఉంచారు. ఈ క్రమంలో చర్చించి కొన్ని హామీలు ఇవ్వగా ఇటీవల సీఎం సంతకం చేసిన ఫైలులోని అంశాలపై ఏమాత్రం పొంతన లేదంటూ యూనియన్ నేతలు మండిపడుతున్నారు. మంత్రితో చర్చలు జరిపినప్పుడు టీచర్‌కు రూ.2లక్షలు, హెల్పర్‌కు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తామని చెప్పారని, కానీ ఇప్పుడు అందులో సగానికి కోత పెట్టారంటూ యూనియన్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అంగన్‌వాడీలకు వేరే బాధ్యతలు అప్పగిస్తూ పనిబారం పెంచిందని వాపోయారు.

ప్రధాన డిమాండ్లు

అంగన్‌వాడీ టీచర్లవేతనం రూ.26 వేలుగా నిర్ధారించాలి. విరమణ వయసు 60 ఏళ్లకు కుదించాలి. విరమణ పొందిన టీచర్‌కు రూ.10 లక్షలు, హెల్పర్‌కు రూ.5లక్షలు ఇవ్వాలి. రిటైర్మెంట్ నాటికి తీసుకునే వేతనంలో సగం మేర పెన్షన్‌గా ఇవ్వాలి. సీనియారిటీ ఆధారంగా వేతనాలను పెంపుతో పాటు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి. ఐసీడీఎస్ పథకానికి నిధులు పెంచి మరింత బలోపేతం చేయాలి. కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. సమాచార నమోదు కోసం కేంద్ర, రాష్ట్రాలు తెచ్చిన యాప్‌ల విషయాన్ని పరిశీలించాలని డిమాండు చేస్తున్నారు.

అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ల రిటైర్మెంటు ప్యాకేజీ మోసపూరితంగా ఉందని అంగన్‌వాడీలు ఆరోపిస్తున్నారు. చర్చల సమయంలో ప్రకటించిన సాయం, ఇప్పుడు నిర్ణయించిన సాయం సగానికి పడిపోయిందని ఆసరా పెన్షన్ ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదని చెబుతున్నారు. పదవీ విరమణ నాటికి తీసుకుంటున్న వేతనంలో సగం మేర పెన్షన్ రూపంలో ఇవ్వాలని. పనిభారం పెరుగుతున్న నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్ల విధులను సర్దుబాటు చేయాలని, తదితర డిమాండ్లతో ఈ నెల 11 నుంచి అంగన్‌వాడీలందరూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మెబాటలో పయనించాలని అనుముల ప్రాజెక్టు యూనియన్ నిర్ధారించింది.

60 రూపాయలు వేతనం నుంచి పని చేస్తున్నాము



యాదమ్మ అంగన్‌వాడీ టీచర్ చలకుర్తి

వంద రూపాయల వేతనం నుంచి గత 30 ఏండ్లుగా పనిచేస్తున్నాము. అయినా ఇప్పటి వరకు ఇంకా పేదరికంలోనే ఉన్నాము. పనిబారం పెరిగి వేతనం తగ్గి కుటుంబాలు గడువక అర్ధకలితో అలమటిస్తున్నాయి.

సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె చేపడతాం..

అనుముల ప్రాజెక్ట్ అంగన్‌వాడీ అసోసియేషన్, (సీఐటీయూ) యూనియన్ అధ్యక్షురాలు అంబటి మణెమ్మ



ఎన్నో ఏండ్లుగా అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారం గాక టీచర్లు ఇబ్బందులు గురవుతున్నారు. అదనపు బాధ్యతలు పెంచి వేతనం తక్కువ ఇస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ.26వేల వేతనం, రిటర్మెంట్ కింద పది లక్షలు, ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలి.ఈనెల 11 వ తేదినుంచి అనుముల ప్రాజెక్టు మొత్తం టీచర్లు, ఆయాలు నిరవదిక సమ్మెలో పాల్గొంటాము. చర్చలకు పిలువకుంటే సమ్మెను ఉద్రుతం చేస్తాం.

శారమ్మ మృతి పార్టీకి తీరని లోటు

•జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి



నామ శారమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎరుకలగుట్ట గ్రామానికి చెందిన ఐద్వా మాజీ అధ్యక్షురాలు నామ శారమ్మ (47) మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారమ్మ మహిళా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో పాల్గొన్నరన్నారు .ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. శారమ్మ అనారోగ్యంతో గత కొంతకాలంగా హైదరాబాదులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా గురువారం రాత్రి ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలెబోయిన వరలక్ష్మి, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్‌రెడ్డి, మాడుగులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, గాదె వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దర్యాప్తు వేగవంతం చేయాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో గత ఐదవ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి చికిత్స పొందుతూ అనుమానాస్పదంగా మృతి చెందిన కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని, అందుకు సంబంధించిన దుండగులను గుర్తించి శిక్షించాలని హ్యూమన్ రైట్స్ ఫోరం అండ్ సోషల్ జస్టిస్ ప్రతినిధులు శుక్రవారం జిల్లా ఎస్పీ అపూర్వరావ్, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ మరణించిన వారిలో ఒక విద్యార్థి తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలోని ఫోటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమను వేధిస్తున్నారని ఆమె సోదరుడికి ఫోన్‌లో తెలియజేసిందని కావున ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకొని మరణించిన విద్యార్థుల ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ సోషల్ మీడియా డేటా, కాల్ డేటాను లోతుగా విశ్లేషించాలని పేర్కొన్నారు. ఈ ఘటనను సామాజిక నేరంగా పరిగణించి ఇలాంటి హృదయ విదారక ఘటనలు పునరావృతం కాకుండా



చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లో, సోషల్ మీడియా మార్ఫింగ్ మాఫియాపై అవగాహన సదస్సులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, మేనేజ్‌మెంట్ ద్వారా సెమినార్లు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ పొడిచేటి ప్రభాకర్‌గౌడ్, ఫోరం ప్రధాన కార్యదర్శి. ఎండీ. ఫిరోజ్, జాయింట్ సెక్రెటరీ కే.విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కే.వెంకటేశ్వర్లు, ఫోరం ఎగ్జిక్యూటివ్ మెంబర్లు టీ.యాదయ్య, ఎండీ.హనీఫ్, కే. దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

•హెచ్ఐవీ, క్యాన్సర్ రోగులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

•కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ కేసులు జిల్లాలో పెరుగుతున్నందున డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ రాపిడ్ కిట్‌ల ద్వారా టెస్టులను పెంచాలన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో డెంగ్యూ నివారణకు సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామ కార్యదర్శి, ఎంపీఓ, డాక్టర్లు అందరూ కలిసి సమన్వయంతో ప్రజలకు పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేస్తూ కేసులు నివారణకు కృషి చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ కేసుల నివారణకు మున్సిపల్ కమిషనర్లు, డీపీఓ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారిగా ఫీవర్ టెస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు తగిన ప్రణాళిక ప్రకారం టీం



వర్క్ చేయాలన్నారు. టీబీ కేసుల విషయంలో టెస్టులు ఎక్కువ మొత్తంలో చేసి రిపోర్టులను పంపించాలన్నారు. అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్ఐవి, క్యాన్సర్ పేషంట్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆరోగ్య మహిళ శిబిరాలు చండూరు, అడవిదేవులపల్లి, దామరచర్ల, మొదలగు ప్రాంతాలలో మహిళా డాక్టర్ల చేత ఆయా ప్రాంత మహిళలకు ప్రత్యేక చికిత్సలు, టెస్టులు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల ప్రాణత్యాగం వృథా కాదు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

విద్యుత్ పోరాట అమరవీరుల ప్రాణ త్యాగం వృధా కాలేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం), రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు జోహార్లు అర్పించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో జరిగిన మహత్తర విద్యుత్ పోరాట సందర్భంగా పోలీసు కాల్పుల్లో తీవ్రంగా గాయపడి మరణించిన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌లో బలిదానం ఇరవై ఏళ్ల పాటు కరెంట్ చార్జీలు పెంచకుండా చేసిందని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దులు, జిల్లా నాయకులు అక్కెనపల్లి నాగయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు శీలా రాజయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, బీయస్పీ మండల అధ్యక్షులు గ్యార శేఖర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి, సురేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలను పరిష్కరిస్తాం'

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలుగాంచిన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నందికొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ మందా రఘువీర్ బిన్నీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డితో కలిసి ఒకటి నుంచి ఆరు వార్డులను విడివిడిగా వార్డుల వారీగా ఏ వార్డుకు అవార్డు సమావేశాలను నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు మద్దుకూరి రాంబాబు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాహుల్‌యాదవ్, కట్టబోయిన చంద్రయ్య, కండల వెంకటేశ్వర్లు, మధు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు రవీందర్‌కు నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

హోంగార్డు రవీందర్ మృతి పట్ల మిర్యాలగూడ సబ్ డివిజన్ హోంగార్డులు నివాళులర్పించారు. శుక్రవారం స్థానిక రాజీవ్ చౌక్ వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. జీతం కోసం రవీంద్ర ప్రాణ త్యాగాలు చేయడం శోచనీయమని హోంగార్డు సబ్ డివిజన్ అధ్యక్షులు కోడిలక్క కిరణ్ కుమార్ అన్నారు. హోంగార్డుల సమస్యను పరిష్కరించి వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, నరసింహ, రషీద్, సైదులు, అన్వర్, సైదా నాయక్, వెంకన్న, అనిల్, మనోహర్ రెడ్డి, బాలకృష్ణ, స్వర్ణలత,, నీలా, వాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

•సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూరు

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఈ నెల 11- 17 వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా నాడు జరిగిన పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రజల మధ్యల చీలికలు తేవడానికి విమోచన దినాన్ని ముందుకు తీసుకువచ్చి గందరగోళ పరిస్థితిని సృష్టిస్తుందని, చరిత్రను వక్రీకరించడానికి బీజేపీ ప్రయత్నం



చేస్తుందన్నారు. ప్రజలు బీజేపీ విధానాలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీన మండల వ్యాప్తంగా నిర్వహించే బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు చిలుమల రామస్వామి, కక్కిరేణి రామస్వామి, ఊట్కూరి యాదయ్య, జాల రమేష్, గడగోజు రవీంద్రచారి, దుప్పెల్లి నాగయ్య, ఇటికల సురేందర్, మురారి మోహన్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి హేయమైన చర్య

•రాబోయే రోజుల్లో బలమైన విద్యార్థి పోరాటాలు చేస్తాం

•జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని, దాడిని ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో భాగంగా సంగారెడ్డిలో జెండాలు, తోరణాలు కడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌పై ఏబీవీపీ నాయకులు భౌతిక దాడులను ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద ఏబీవీపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్‌పై కూడా దాడులు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి సమరశీల విద్యార్థి ఉద్యమాలు చేపడుతుంటే ఎస్ఎఫ్ఐకి వస్తున్న విద్యార్థుల మద్దతును చూసి ఓర్వలేని మతోన్మాద గుండాలు ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కూడా ప్రతి దాడులకు దిగితే మీ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో పోటి పడలేని ఏబీవీపీ గుండాలు ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం



నల్లగొండ కలెక్టరేట్

వ్యక్తం చేశారు. ఏబీవీపీ గుండాల తాటాకు చప్పులకు విద్యార్థి ఉద్యమాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ బెదరదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మతోన్మాద ఏబీవీపీ కి వ్యతిరేకంగా బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర సైదానాయక్, బిట్టు రేణుక, కావ్య జగన్, యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాల దాడులను ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వీరన్న నాయక్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఏబీవీపీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు నుమాన్, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మణి అశోక్ కుమార్, రవీందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

నవతెలంగాణ-కేతెపల్లి

ఆకాశాన్ని అంటే నిత్యవసర వస్తువుల ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య, కోట లింగయ్య, చెరుకు సత్తయ్య, వెంబడి లింగయ్య, చౌడయ్య పాల్గొన్నారు.

దామచర్ల : నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దామరచర్ల తహశీల్దార్‌కి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర నాయక్, బాల సైదులు, ఖాజా మొహిద్దిన్, కోటిరెడ్డి, పాపా నాయక్, దయానంద్, గోపి, సుభాని తదితరులు పాల్గొన్నారు.



కేతెపల్లి

చండూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిసైదులు, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు బస్సు దగ్ధం



•డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

•సురక్షితంగా ప్రయాణికులు

•అద్దంకి నార్కెట్‌పల్లి హైవేపై ఘటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రమాదవశాత్తు ప్రయివేటు బస్సు వెనుక టైర్ పగిలి బస్సు దగ్ధమైన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున నల్లగొండ జిల్లా మిర్యాలగూడ శివారులో జరిగింది. ఆ బస్సులో 26 మంది ప్రయాణికులు ఉండగా డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పి ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. వారిని వేరే బస్సులో హైదరాబాద్‌కు తరలించారు. కాగా ఈ ప్రమాదానికి బస్సు వెనుక టైరు పగలడమే ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు. వివరాలకు వెళ్లితే...నెల్లూరు నుండి హైదరాబాదుకు వెళ్లే వేమూరి కావేరి ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు అతివేగంగా దూసుకెళుంది. వంద నుంచి 120 స్పీడ్‌తో బస్సు వెళుతుంది. బస్సులో 26 మంది ప్రయాణికులు ఉన్నారు. తెల్లవారే సరికే హైదరాబాద్‌కు చేరుకుంటారు. బస్సు వేగంగా వెళ్తుంటే ప్రయాణికులందరూ గాఢ నిద్రలోకి జారుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ శివారు హనుమాన్‌పేట ఫ్లైఓవర్ వద్దకు రాగానే పెద్ద శబ్దం వచ్చింది. బస్సు వెనుక టైరు పగిలిందని డ్రైవరు భావించి అప్రమత్తమయ్యాడు. పేలిన టైరు భాగం నుంచి మంటలు చెల్లారేగడంతో బస్సును రోడ్డు పక్కకు ఆపి ప్రయాణికులను నిద్రలేపారు. అందరినీ కిందికి దింపి దూరంగా పంపించారు. మంటలు ఒకసారిగా చెలరేగిపోయి బస్సు పూర్తిగా దగ్ధం అయిపోయింది. ఆ సమయంలో బస్సులో 26 మంది ప్రయాణికులు ఉండగా డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులకు ఏమి కాలేదు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణికులను వేరే బస్‌లో సురక్షితంగా హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఏవో జీ.అర్చన శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లు ఎవరైనా యూరియా ఎమ్మార్పీ ధరకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రావుల నరేష్, మహేష్, డీలర్లు క్రిష్ణ, నాగేశ్వరరావు, కోటి, కొండలు, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్‌నెట్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం నాగ ఇంటర్నెట్ సెంటర్‌ను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

.ఈనెల 10వ తారీకు హైదరాబాద్‌లో జరగబోయే బీసీల సింహగర్జన గోడపత్రికను నార్కట్‌పల్లిలో బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు ముద్దం నరసింహగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నరసింహగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుల్లెంల అచ్చాలుగౌడ్, పుల్లెంల శ్రీనివాస్‌గౌడ్, చెన్నారపు సత్తయ్య, నాయి ప్రజ్ఞాపురం శ్రీను, శ్రీనివాస్ గౌడ్, నాగరాజ్‌గౌడ్, వల్కి శంకర్, పోతేపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో వైద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

నవతెలంగాణ-అర్వపల్లి

పల్లెలో వైద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లాలో పల్లె దావకానలో పనిచేస్తున్న కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పల్లె రైతులను సన్మానించారు.జిల్లావ్యాప్తంగా ప్రత్యేక వైద్య కమిటీని నిర్వహించారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా జెడ్పీటీసీని ఎన్నుకున్నారు. జెడ్పీటీసీ వైద్యబృందాన్ని సన్మానించారు.



సంపదవనాలను అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-మద్దిరాల

సంపద వనాలను అభివృద్ధి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.శుక్రవారం మండలంలోని పోలుమల్ల గ్రామశివారులోని ఎస్సారెస్పీ కాలువ వెంబడి సంపద వనాల కోసం తీసిన గుంతలను పరిశీలించి మాట్లాడారు.అధికారులు సంపద వనాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.కెనాల్ ఇరుప్రక్కల ఉన్న కెనాల్ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారిపైన కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంపద వనాలను ఐదు బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్‌లో వెయ్యి మొక్కలు పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీడీ కిరణ్‌కుమార్, పోలుమళ్ళ సర్పంచ్ భవాని లింగరాజు, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ రాజేష్, అధికారులు లావణ్య పాల్గొన్నారు.



జిల్లాఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నిర్వహిస్తున్న విధులు నిర్వహిస్తున్న సాటిక సుధాకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అందుకున్నారు.అదేవిధంగా పాఠశాలలో ఉపాధ్యాయుని ఆ పని చేస్తున్న ల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు సాటిక చొల్లేటి వెంకటేశ్వర్లులను తోటి ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తబిత, ఉపాధ్యాయులు పగిల్ల సైదులు, మధుసూదనరావు, ఇందిర మంజుల సుగుణ గ్రామస్తులు దాసరి సోమయ్య,శిగ నసీర్, నిమ్మల నాగరాజు, మల్లేష్,శంకర్ పాల్గొన్నారు.



విద్యావాలంటీర్లకు రూ.లక్ష చెక్కు అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మైహోమ్ సిమెంట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలో చౌటపల్లి గ్రామము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న విద్యా వాలంటీర్లు 2023-24 సంవత్సర వేతనాల కోసం రూ.లక్ష చెక్కును బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణవేణి నరేష్,పాఠశాల హెడ్‌మాస్టర్ లద్దూమారెడ్డికి ఆ సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు,అడ్వయిజర్ జగన్నాధరావు అందజేశారు.ఈకార్యక్రమంలో సంస్థప్రతినిధులు రత్నం, ,ఏజీఎం శ్రీనివాస్, శ్రీహరి పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట

నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగ విద్యార్థుల పట్ల మానవీయంగా ఆలోచిస్తున్న ప్రభుత్వం దేశంలో బీఆర్‌ఎస్ మాత్రమేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజల బాధలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల లో దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.372మంది వికలాంగ విద్యార్థులకు 571 ఉపకరణాలను,100 బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ట్రై సైకిల్స్ 30, వీల్‌చైర్స్ 80, సీపీ చైర్స్ 16, ఉపకరణాలతో పాటు ఇయరింగ్ మిషన్స్, క్యాలిపర్స్, బ్రెయిలీ కిట్లు, వాకర్‌స్టిక్స్, రోలెటర్ వంటి ఉపకరణాలను అందజేశారు.వీటితో పాటు రాష్ట్రంలో ఏ మూలకు వెళ్ళినా ఫ్రీ గా ఉండే పద్ధతుల్లో బస్‌పాస్‌లను సైతం అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, ఎస్‌కె.నయీం, తదితరులు పాల్గొన్నారు.



జాన్‌పహాడ్ దర్గాలో ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని పవిత్ర జాన్‌పహాడ్ దర్గాలో, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును ప్రకటించిన అనంతరం తొలిసారిగా, ఆయన సెంటిమెంట్‌గా భావించే జానపాడ్ దర్గాను దర్శించుకున్నాడు.ఈ సందర్భంగా పవిత్ర జాన్‌పాక్ షరీఫ్ దర్గాకు చాదర్‌ని సమర్పించారు. దర్గా సన్నిధిలో కందూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఓ కుటుంబాన్ని కలిసి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు విజయవెంకట్, విజయ్, మైబెల్లి పాల్గొన్నారు.

ఈటూరు మత్స్య సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక

నవతెలంగాణ-నాగారం

మండలంలోని ఈటురు గ్రామం పంచాయతీలోని మత్స్య సహకార సంఘం డైరెక్టర్ ఎన్నికలు 245 మంది సొసైటీ సభ్యులు ఉండగా ఈటూరులో ఎన్నికల అసిస్టెంట్ రిజిస్టర్ వి.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాలెట్ పద్ధతిన 31 నామినేషన్ దాఖలు చేయగా 23 మంది ఎన్నికల నిర్వహించగా 9 మంది డైరెక్టర్లుగా ఎంపికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా నంగునూరు మంగమ్మ, మేడబోయినయాదమ్మ, పెద్దపెల్లి శంకర్, పెద్దపల్లి యాదగిరి ,నంగునూరు ప్రకాష్ ,నార్ల నరేష్, నంగునూరు శ్రీనివాస్, గోడదాటి సైదులు, నంగులూరిసత్తయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రొసిడింగ్ ఆఫీసర్ డి.నాగేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొస్టింగ్ ఆఫీసర్ రామచంద్రయ్య, అంజయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

కార్మికులు ఐక్యంగా ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో బహుజన కార్మిక సంఘాల సమైఖ్య అనుబంధ మారుతి ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రికార్డులను శుక్రవారం బహుజన కార్మిక సంఘాల సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ అందజేశారు.తాను కొన్నేండ్లుగా కార్మికసంఘాల ఐక్యత కోసం కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మారుతి ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి,యాకోబ్, ఇస్మాయిల్,వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ అధ్యక్షులు ఏనుగుల రామచంద్రు, వెంకన్న యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు హార్థిక శుభాకాంక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాదరికిశోర్‌కుమార్‌ను సీఎంకేసీఆర్ ప్రకటించడం పట్ల శుక్రవారం నందపురం జైబీమ్ యూత్ సభ్యులు హార్థికశుభాకాంక్షలు తెలిపారు.ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గెలుపు ఖాయమన్నారు.కుల మత భేదాలు లేకుండా ఆపద అంటే ఆదుకునే వ్యక్తిగా వెన్నంటే ఉండి ప్రతిక్షణం ప్రజల కోసం పోరాడే వ్యక్తి మళ్లీ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ మరియు బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దామెరవెంకన్న, బోడఉపేందర్, పి.సందీప్, బోడ ప్రశాంత్, బోడ రవీందర్, బోడ గణేష్ పిల్లి సంజయ్ ,కేశగల్ల ప్రశాంత్ కొమ్ము ప్రశాంత్ ,బోడ నవీన్ పవన్ ,సతీష్, అజయ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలం

- **తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్**

నవతెలంగాణ-సూర్యాపేట

ఏడాది పాటు దేశ రాజధాని ఢిల్లీలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని చేసిన పోరాట ఫలితంగా దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ విమర్శించారు.శుక్రవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని కోరారు. విత్తనాలు,ఎరువులు, విద్యుత్ వంటి వాటికి సబ్సిడీలు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. రైతు పండించిన అన్ని రకాల పంటకు ఎంఎస్.స్వామినాథన్ సిఫారసు ప్రకారం పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర(ఎంఎస్‌పీ) చట్టబద్ధం చేయాలన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు ప్రటిష్ట చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందన్నారు.తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న ఫసల్‌బీమా యోజన పథకాన్ని సవరించి సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకురావాలని కోరారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పంట సంబంధిత వ్యాధుల వలన పంట పొలాలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు అన్ని పంటలకు బీమాపథకం అందించాలన్నారు.అన్ని వ్యవసాయ కుటుంబాలను అప్పుల ఊబి నుండి విముక్తి చేయడానికి సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేసుకొని తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమించాలన్నారు.ఉపాధిహామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.సదస్సు ప్రారంభానికి ముందు వక్తలను అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ పరిచయ



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్ష వర్గంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు, అఖిల భారత రైతుకూలీసంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి శ్రీనివాస్ వ్యవహరించారు.

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఎన్నిక

సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లాకమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు.కన్వీనర్లుగా దండావెంకటరెడ్డి, దొడ్డ వెంకటయ్య, బొడ్డుశంకర్, పేర్ల నాగయ్య,బుద్ధ సత్యనారాయణ, నల్లెడమాధవరెడ్డి, మట్టిపల్లి సైదులుతో పాటు కమిటీ సభ్యులుగా మల్లు నాగార్జున్‌రెడ్డి, బుర్రి శ్రీరాములు, పోటులక్ష్మయ్య,అలుగుబెల్లి వెంకటరామిరెడ్డి, కొప్పోజు సూర్యనారాయణ, కంబాలపల్లి శ్రీను,కొప్పుల రజిత, మూరగుండ్లలక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, వివిధ రైతుకూలీ సంఘాల నాయకులు దండా వెంకటరెడ్డి, దొడ్డ వెంకటయ్య, బొడ్డు శంకర్,నల్లెడ మాధవరెడ్డి, పేర్ల నాగయ్య, మురగుండ్ల లక్ష్మయ్య, బుద్ధ సత్యనారాయణ, మట్టిపల్లి సైదులు, కందాలశంకర్‌రెడ్డి, అలుగుబెల్లివెంకటరామిరెడ్డి, కొప్పులరజిత, కొప్పోజు సూర్యనారాయణ,దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, మందడి రాంరెడ్డి, దశరథ, పోలబోయిన కిరణ్, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాసవిమాతా ఆశీస్సులతో ప్రజలతా సుఖసంతోషాలతో ఉండాలి

- **రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య**

నవతెలంగాణ-సూర్యాపేట

పార్వతి అంశమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. శ్రావణ చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వాసవిమాతా అమ్మవారికి వెండిచీర నిమిత్తం కేజీన్నర వెండిని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో దేవాలయాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తుందన్నారు. యాదాద్రి ఆలయం పునర్నిర్మాణం దేశంలోని ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా



పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, రాచర్ల కమలాకర్, పసుపర్తి కృష్ణమూర్తి, తల్లాడ సోమన్న, తల్లాడ శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

భవిష్యత్ మార్గదర్శకాలకై అవగాహనా కార్యక్రమాలు

- **గిరిజన సంక్షేమ శాఖ అధికారి శంకర్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి



శంకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో వెరిజాన్ కంపెనీ నిర్మాణ్ సంస్థకు అందించిన వాహనం ద్వారా జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి10తేదీ వరకు 9వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 8న సూర్యాపేట నందు గిరిజన బాలుర వసతి గృహం , గిరిజన బాలికల వసతి గృహం, గిరిజన బాలుర కళాశాల అలాగే చివ్వేంల గిరిజన బాలికల వసతి గృహం,నెమ్మికల్ నందు గిరిజన బాలుర వసతి గృహం నందు అవగాహనా కార్యక్రమాల చేపడ్తామన్నారు.9వ తేదీన కోదాడలోని గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాల, హుజూర్‌నగర్ గిరిజన బాలుర వసతి గృహం అలాగే పాలకీడులో బాలుర వసతి గృహంలో,10 న తిరుమలగిరిలో గిరిజన బాలికల వసతిగృహం, బాలుర వసతి గృహం అలాగే తుంగతుర్తి బాలుర వసతి గృహలలో అవగాహనా కార్యక్రమాలు చేపడ్తామన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షకులు అంజద్,కార్యాలయ సిబ్బంది, నిర్మాణ్ సంస్థ సీనియర్ కౌన్సిలర్ కె.కళింగ, ఎన్.సాయిబాబు,ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-గరిడేపల్లి

బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ విమర్శించారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం యానాల సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం, బీసీబంధు, మైనార్టీల లోన్లు, దళితబంధు లాంటివి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కేవలం అధికార పార్టీ నాయకుల కబంధహస్తాల్లోనే నడుస్తున్నాయన్నారు. ఇతర పార్టీల నాయకులను బీసీబంధు,మైనార్టీ బంధుపేరుతో చిన్న,పెద్ద నాయకులను చేర్చుకోవడం సరికాదన్నారు.ఇకనైనా బీఆర్‌ఎస్ ప్రజాస్వామ్యపద్ధతిలో పాలన కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబటి భిక్షం, యానాల సోమయ్య, ఎస్‌కె.హస్సేన్, మచ్చ వెంకటేశ్వర్లు, గుడుపు లక్ష్మయ్య, బొల్లేపల్లి శ్రీనివాస్, దోసపాటి సుధాకర్, ఆకుల అరవింద్, కందుకూరినాగిరెడ్డి పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు వెంటనే నీటిని విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిల్లాపల్లి నర్సింహారావు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సంధ్యకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు.అధిక ధరలను తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.నిరుద్యోగ యువతకు ఉపాధి



కల్పించడంలో విఫలమయ్యారని తెలిపారు.అన్ని కేటగిరీలోకి చెందిన నిరుద్యోగ యువతకు అన్ని శాఖలలో ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి చిన్నరాములు, రైతుసంఘం మండలఅధ్యక్షులు వై.లింగయ్య, కందుకూరి శ్రీకాంత్,అమరబోయిన కృష్ణ, యాదాల వీరస్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

నవతెలంగాణ-తుంగతుర్తి

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, గౌరవప్రదమైనదని దాయం రాజిరెడ్డి చారిటబుల్ చైర్మెన్ ఝాన్సీరెడ్డి అన్నారు.ఇటీవల వెలువడిన రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల ఫలితాలలో వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 13 మంది ఎంపికైన సందర్భంతో పాటు ఇదే పాఠశాల నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు వెంకటరామనరసమ్మ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మల్లేపాక రవీందర్‌లను దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిని లింగయ్య, ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, ఎస్ఎంసీ చైర్మెన్ పల్లూరు అంబేద్కర్, జెడ్పీహెచ్‌ఎస్ పిల్లలు, ఉపాధ్యాయులు కూరపాటి రవీందర్, ఉపాధ్యాయులు మోతె శ్రీను,జెడ్పీహెచ్‌ఎస్ ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు సూదగని రాజయ్య, మాజీ సర్పంచ్ తునికి సాయిలు, పులుగుజ్జ యాకయ్య, అంజయ్య, యనగందుల మల్లేశ్,ఉపాధ్యాయబృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్ పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని రైతువేదికలో బీఎల్‌ఓలకు ఒక్కరోజు శిక్షణా తరగతులను తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. బీఎల్‌ఓలకు వారి విధులను వీడియో తరగతుల ద్వారా వివరించారు. ఓటర్ల నమోదుకు ఈ నెల 19వ తారీకు చివరితేదీ కావడంతో అర్హులందరికీ ఓటరు నమోదు చేయాలన్నారు.అందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఆర్‌ఐలు సుందరిమట్టయ్య, స్వప్న అన్ని గ్రామాల బీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ వేడుకకు గిరిజన బిడ్డలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సేన మండల అధ్యక్షుడు భూక్యా నాగునాయక్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే సేవాలాల్ సేన తొమ్మిదవ ఆవిర్భావ వేడుకలకు హాజరైనట్టు తెలిపారు. గిరిజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీలకు అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలో దేశంలో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు ఎస్సీ,ఎస్టీలకు కాంగ్రెస్ అండగా నిలిచిందని కాంగ్రెస్ అనుబంధ ఎస్టీసెల్ మండల శాఖ అధ్యక్షులు గుగులోత్ ప్రేమ్‌ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బందెల రవి అన్నారు.శుక్రవారం వారు తిరుమలగిరిలో వారు విలేకర్లతో మాట్లాడారు.9 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంతో పాటు ఐదు కొత్త ఐటీడీఏ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి నగదు బహుమతులను అందజేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎస్సీ, ఎస్టీలు తమ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు కోరారు.

పేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్నాం

నవతెలంగాణ-కోదాడరూరల్

పేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలం పరిధిలోని గుడిబండ, భీక్య తండా గ్రామాలకు చెందిన 90 మంది పేదలకు జీఓ నెంబర్ 58 ప్రకారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కొండ సైదయ్య,బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, తహసీల్దార్ సాయిగౌడ్, బీక్యాతండా, సర్పంచ్ బానోతు అంబేద్కర్, శేషు, నాగయ్య, గీత పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ అన్నారు.శుక్రవారం పట్టణంలోని సీడీపీఓ కార్యాలయంలో అంగన్వాడీ సమ్మె నోటీస్ అధికారికి అందించి మాట్లాడారు.రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు.వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారన్నారు.ఈనెల 11 నుండి సమ్మెలోకి వెళ్తున్నామని తెలిపారు.



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లతీఫ్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎండి లతీఫ్ గురుపూజోత్సవం దినోత్సవం రోజున జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రశంసాపత్రం తీసుకున్నారు.ఆయన్ను శుక్రవారం వైఎస్‌ఆర్‌సీపీ అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయురాలు వంకాయలపాటి మాధవి, కె.జయప్రద, అభిలాష, కల్పన,నర్సోజీ, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు కుక్కడపు ఉపేందర్, ఎస్‌కె.అబ్దుల్‌రహీం,గడ్డిగుంపుల జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా సమ్మక్క సారక్క పండుగ

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డులో సమ్మక్క సారక్క 16 రోజుల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా సమ్మక్క సారక్క గద్దెలను ఏర్పాటు చేసిన 16 రోజులు కావస్తున్న సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పండుగను నిర్వహించారు.ఈ కార్యకమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణమేళా కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్థానిక సుధా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రుణమేళా కార్యక్రమాన్ని బ్యాంక్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ శుక్రవారం ప్రారంభించారు.బ్యాంకులు ఇచ్చే రుణమేళా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం ప్రజలు చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల మరమ్మతులకు, విస్తరణకు, చిరువ్యాపారస్తులకు, దుకాణదారులకు, తాకట్టు రుణవ్యాపారాలకు టర్నోవర్ లోన్లకు, వాహనరుణాలకు వర్కింగ్ క్యాపిటల్, గిడ్డంగి సర్టిఫికెట్ రుణాలు బంగారు ఆభరణాలపై రుణాలు, తదితర రుణాల వసతిని తమ బ్యాంకు కల్పిస్తుందన్నారు.పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి,బ్యాంక్ మేనేజర్ ఇల్లింద సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రెండోవిడత దళితబంధు అందించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

దళితబంధు పథకంలో రెండవ విడత అర్హులైన వారందరికీ ఇవ్వాలని ఎన్ఎస్‌యూఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తిరుమలగిరిలో విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

2250 కేజీల నల్లబెల్లం స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో మఠంపల్లి మండల పరిధిలోని లాలితండాకు చెందిన రూపావలి కిషన్, మంచితండాకు చెందిన భూక్యా రవి నల్ల బెల్లం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ



నాగార్జునరెడ్డి తెలిపారు.ఈ దాడుల్లో 2250 కిలోల నల్లబెల్లం 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం స్వాధీనం చేసుకున్నామన్నారు.అదే విధంగా మూడవ బాలరూపావళికి చెందిన రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.అనుమతులు లేకుండా నల్లబెల్లం క్రయవిక్రయాలు నిషేధమని నల్లబెల్లం విక్రయం జరిపిన, నాటుసారా తయారుచేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు వెంకన్న, జగన్మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగయ్య, మధుసూదన్‌రెడ్డి, రవి, నాగరాజు, నాగమణి పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి పందిరి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ ఊరు మనదిరా.. కాంగ్రెస్ మనదిరా అనే నినాదంతో వందలాది మంది యువకులు పట్టణంలో చేపట్టిన భారీ బైక్‌ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల హామీలను విస్మరించిందని ఆ పార్టీ పాలనలో ఏ వర్గ ప్రజలు కూడా సంతృప్తి చెందలేదని విమర్శించారు. నియంత మాదిరిగా పరిపాలిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దించాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు పెద్దపీట వేస్తుందన్నారు.యువకులు జై కాంగ్రెస్ అంటూ చేసిన నినాదాలతో పట్టణం హోరెత్తిపోయింది. ఈ కార్యక్రమంలో రేవంత్ అన్న సైన్యం నాయకులు జలంధర్ భగత్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజల గోడు పట్టదా?

• టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ఆలేరు రూరల్.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల గోడు పట్టదా అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు .శుక్రవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని పేర్కొన్నారు. వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి ,పాల సెంటర్ డైరెక్టర్ అచ్చిని బిక్షపతి, పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సిబ్బందికి హెల్త్‌క్యాంప్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఉపాధి హామీ సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి సౌజన్యంతో ప్రీమియర్ హాస్పిటల్, మెహదీపట్నం వారు ఉపాధి హామీ సిబ్బందికి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ప్రారంభించారు. హెల్త్ క్యాంపులో బీపి, షుగర్, 2డి ఎకో, కంటి పరీక్షలు, జనరల్ చెకప్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీర్ఘకాలిక చికిత్స అవసరం ఉన్నవారికి సంక్షేమ నిధి ద్వారా చికిత్స నిర్వహిస్తారు.ఉపాధి హామీ సిబ్బంది సంబంధించి 160 మంది ఎపిఓ, టిఎ, ఇసి, సిఓ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు, 280 మంది క్షేత్ర సహాయకులు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, గ్రామీణాభి వృద్ధి శాఖ అధికారులు, హెల్త్ క్యాంప్ వైద్య అధికారులు పాల్గొన్నారు.

మోత్కూర్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు. తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఓటరు నమోదును, ధరణీ రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. ఓటరు నమోదు, ఓటర్ల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న పనులను అడిగి తెలుసుకునిరికార్డులు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం మండలంలోని ముశిపట్ల గ్రామాన్ని సందర్శించి హరితహారం, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డును పరిశీలించారు. డంపింగ్ యార్డును ఏ విధంగా ఉపయోగిస్తున్నది పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ ఎరువు తయారు చేస్తున్నారా అని సిబ్బందిని అడగ్గా సేంద్రీయ ఎరువును తయారు చేసి కొంత మొక్కలకు వేస్తున్నామని, మిగతాది అమ్ముతున్నామని తెలిపారు. హరితహారం లక్ష్యం మేరకు మొక్కలను సంరక్షించి పెంచాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీవో రవూఫ్ అలీ, పంచాయతీ కార్యదర్శి క్రాంతి ఉన్నారు.



రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమం సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో టీఎన్జీవోస్ భవనంలో పైళ్ల యాదిరెడ్డి, మంగ నరసింహులు, మామిడాల సోమన్న, బర్మ బాబు, ఏనుగుల విష్ణు అధ్యక్షత నిర్వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. డిసెంబర్, 9, 2021 లో ప్రధానమంత్రి మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలతో రైతులు ఉద్యమాన్ని విరమించాలని చెప్పారని తెలిపారు. కనీస మద్దతు ధరల చట్టం, రైతు ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని అటువంటి హామీలను అమలు చేయలేదని అన్నారు. రైతులను మోడీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ మోసాన్ని మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా రెండో దశ రైతు ఉద్యమం ప్రారంభించాలని, సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించిందని చెప్పారు. కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం రైతుల రుణ విముక్తి కార్పొరేట్ కంపెనీలకు కాకుండా, రైతులకు లాభం కలిగించే పంట బీమా పథకం రైతు ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 2011, సాగుదారుల చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు వివిధ పోరాట కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ , రాష్ట్ర నాయకులు. జమున ,ఏకేఎంఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి.భాస్కర్,జిల్లా ప్రధాన కార్యదర్శి. కొల్లూరి రాజయ్య, ఏఐకేఎస్, రాష్ట్ర నాయకులు,చిరబోయిన రాజయ్య ,తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కేమిడి. ఉప్పల య, దేవయ్య, బొమ్మ కంటి సిద్ధిరాజ్ , మేక. అశోక్ రెడ్డి ,బాలరాజ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు



వాసుదేవరావు చిత్రపటానికి నివాళులు



చౌటుప్పల్‌లో...

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రముఖ సీనియర్ న్యాయవాది అక్కెనపల్లి వాసుదేవరావు శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ కోర్టులో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాకిటి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించారు. వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి, ప్రధానకార్యదర్శి పాల పరమేశ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, న్యాయవాదులు అవినాశ్, బాల్యం చలపతి, ముత్యాల సత్తిరెడ్డి, శ్రీనివాస్, బిక్షమయ్య, బిక్షపతి, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, జెల్ల రమేశ్, మహిపాల్‌రెడ్డి, జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, వేణు, .ఖయ్యూమ్‌పాషా, గంగదేవి రవీందర్, ఎం.నర్సింహా, ౨ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రముఖ సీనియర్ న్యాయవాది అక్కెనపల్లి వాసుదేవరావు శుక్రవారం అకాల మృతి చెందడంతో సుభాష్ సెంటర్‌లో, కోర్టు ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు నివాళు లర్పించారు. అనంతరం స్థానిక కోర్టు హాల్లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సమావేశాన్ని వహించి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. నివాళులర్పించిన వారిలో న్యాయమూర్తులు, ఏజీపి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

విదేశాలకు వస్తువులు పంపేందుకు తపాలాశాఖ పార్సిల్ సేవలు

నవతెలంగాణ-మోత్కూరు:

విదేశాల్లో ఉంటున్న తమ పిల్లలకు, బంధువులకు వస్తువులను పంపడానికి తపాలాశాఖ కొత్తగా డాక్‌నిర్యాత్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసిందని, ఈ కేంద్రాల ద్వారా విదేశాల్లో ఉంటున్న తమవారికి తక్కువ ధరకే పార్సిళ్లను పంపుకోవచ్చని పోస్టల్ శాఖ నల్లగొండ నార్త్ సబ్ డివిజన్ ఇన్ స్పెక్టర్ సిహెచ్.రవి తెలిపారు. మోత్కూరు సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని 25 బ్రాంచ్ ల బీపీఎంలు, ఈడీఎంసీలతో శుక్రవారం వీడియోకాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలకు పార్సిల్ సర్వీసులను పోస్టల్ శాఖ కొత్తగా ఈ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని, డాక్ నిర్యాత్ సేవా కేంద్రాల ద్వారా తక్కువ ధరకు, సులువుగా, వేగంగా వస్తువులను విదేశాలకు పంపుకోవచ్చని తెలిపారు. ఈ కేంద్రాలనుంచి పంపే పార్సిళ్లకు డోర్ స్టెప్ పికప్ సౌకర్యం, ప్యాకింగ్ సదుపాయం కూడా అందుబాటులోకితెచ్చిందన్నారు. కస్టమ్స్ శాఖ ద్వారా కూడా వెంటనే క్లియరెన్స్ లభిస్తుందని, విదేశాలకు వస్తువులను ఎగుమతి, దిగుమతి లైసెన్స్ తో పాటు జీఎస్టీ, పాన్ వివరాలను డాక్ నిర్యాత్ కేంద్ర వెబ్ పోర్టల్ లో నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్పీఎంఅశోక్, ఈడీడీఏ వెంకటాచారి, బీపీఎం రామచంద్రం, నవీన్, మహేశ్వరి, మౌలానా, జమాల్, ఎన్.గురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒంటికాలుపై నిలబడి ఎన్‌హెచ్‌ఎం కార్మికుల నిరసన

నవతెలంగాణ-భువనగిరిరూరల్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు మాట్లాడుతూ మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని. ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం కాంట్రాకుఅండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్‌నాయకులు కామ్రాన్, దుర్గ, వినోద్, మధు, శ్రీదేవి, శిరీష, రమేష్, శ్రీనివాస్, సరిత, సౌజన్య, గణేష్ లు పాల్గొన్నారు.



అఖిలపక్షం నాయకులపై అక్రమ కేసులను నిరసిస్తూ నిరసన

నవతెలంగాణ -మోత్కూరు

ప్రజా సమస్యలపై పోరాడుతున్న మోత్కూరు అఖిలపక్షం నాయకులపై తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అక్రమ కేసులు పెట్టించడాన్ని నిరసిస్తూ అఖిలపక్షం నాయకులు శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అఖిలపక్షం నాయకులపై అక్రమ కేసులు పెట్టి నోటీసులు జారీ చేయడంతో వారంతా రామన్నపేట కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ స్థలం కబ్జా కాకుండా, ఎమ్మెల్యే ఇచ్చిన ఇతర హామీల అమలు కోసం పోరాడితే 12 మంది అఖిలపక్షం నాయకులపై కేసులు పెట్టారని తెలిపారు. తుంగతుర్తినియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఎవరు మాట్లాడినా, పోరాడినా ఎమ్మెల్యే వారిపై కేసులు పెట్టిస్తూ భౌతిక దాడులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, అవిశెట్టిఅవిలిమల్లు, గుండగోని రామచంద్రు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, గడ్డం నర్సింహ, బయ్యని రాజు, బొల్లు యాదగిరి, కుకునూరు విష్ణువర్ధన్ రెడ్డి, మరాటి అంజయ్య, పుల్కరం మల్లేష్, సజ్జనం మనోహర్, బందెల రవి, గడ్డం లక్ష్మయ్య, కుర్మిళ్ల రాములు, అన్నెపు నర్సింహ, వంగరి రాములు, అన్నెపు రాములు, పోతరబోయిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

12,13వ తేదీల్లో సీపీఐ(ఎం) మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ- వలిగొండ

ఈ నెల 12,13వ తేదీల్లో వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత ఉన్మాద విధానాలను రెచ్చగొడుతూ ప్రజల్లో వైశ్యామ్యాలు సృష్టిస్తుందన్నారు. రెండు రోజుల శిక్షణ తరగతుల్లో ప్రభుత్వ విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్యారి రాంచందర్, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాస్ నరసింహ, నాయకులు దొడ్డి బిక్షపతి, రాధారపు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఖిల్లాపై బీసీ అభ్యర్థిగా జెండా ఎగురేస్తాం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థిగా జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో, పార్టీ పదవులలో అధిక ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. పిసిసి స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ఆశీస్సులతో భువనగిరి నియోజకవర్గంలో బిసి అభ్యర్థిగా పోటీ చేసి భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్‌మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ,వలిగొండ జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పాల్గొన్నారు.

గురుకుల బాలికల పాఠశాలలో ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో శుక్రవారం విద్యార్థినులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. పాఠశాలలో ఐదో తరగతిలో చేరిన విద్యార్థినులకు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థినులకు సీనియర్ విద్యార్థినులు బహుమతులు అందజేసి స్వాగతం పలికి, తమ అనుభవాలు పంచుకున్నారు. విద్యార్థినుల ఆటపాటలతో నృత్యాలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సరోజమ్మ మాట్లాడుతూ ఈ విద్యాలయంలో విద్యనభ్యసించి వెళ్లిన విద్యార్థినులు ఎందరో గౌరవించదగ్గ పదవుల్లో స్థిరపడ్డారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి బాగా చదివి ఉన్నత పదవులను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విదేశాలకు తపాలా ద్వారా పార్సిల్ సేవలు

నవతెలంగాణ -రామన్నపేట

అతి తక్కువ ధరలకు విదేశాలకుతపాలాశాఖ కొత్తగా ఏర్పాటు చేసిన డాక్ నిర్యాత్ సేవా కేంద్రాల ద్వారా పార్సెల్ లను పంపించే సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్టు ఆ శాఖ నల్లగొండ నార్త్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.రవి తెలిపారు. శుక్రవారం స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలలో ఉంటున్న తమ బంధుమిత్రులకు పంపాలనుకునే వస్తువులను ఈ కేంద్రాల ద్వారా సులువుగా తక్కువ ధరకే పంపించే అవకాశం ప్రజలందరికీ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా పంపే పార్శిల్లకు డోర్ స్టెప్ పిక్ అప్ సౌకర్యం, ప్యాకింగ్ సౌకర్యం కూడా పోస్ట్ ఆఫీస్ లో అందుబాటులో ఉందని తెలిపారు.విదేశాలకు వస్తువులను ఎగుమతి చేసే సంస్థలు తమ ఎగుమతి, దిగుమతి లైసెన్స్ తోపాటు జీఎస్టీ, ఫాన్ వివరాలను డాక్ నిర్యాత్ కేంద్ర వెబ్ పోర్టల్ https://dnk.cept.gov.in/customer.web లో నమోదు చేసుకుని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట స్థానిక శాఖ అధికారులు ఉన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు నిర్వహించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవ తెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఈ నెల 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీరోచిత సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం సెప్టెంబర్ 17 ను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.వీర తెలంగాణ సాయుధ పోరాట వీరులు కమ్యూనిస్టులేనన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగాని గాలయ్య, నాయకులు కె.శ్రీనివాస్,దుర్వక భాస్కర్,చిలివేరు అంజయ్య,కలకొండ సంజీవ,ఎల్లంకి మహిష్,సుర్వి నరసింహ,యాదమ్మ,పొట్ట సత్యం,కందుల లింగమ్మ,మంచాల జంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

కారంమిల్లును ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-అడ్డగుడూర్

మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో డీఆర్‌డీఏ, సెర్ప్ వారి ఆర్థిక సహకారం రూ.4లక్షలతో ఏర్పాటు చేసిన ఉప్పలమ్మా తల్లి కారం మిల్లును శుక్రవారంఎంపీపీ దర్శనాల. అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య , మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపెల్లి మహేంద్ర , పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ప్రేమలత, ఏపీఎం వెంకటేశ్వర్లు, యాదగిరి, ధర్మారం సర్పంచ్ శీలం జ్యోతి దావీద్, ఉప సర్పంచ్ మేకల సుజాత జగన్ , మానాయికుంట గ్రామ మాజీ సర్పంచ్ కడారి సైదులు, బీఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, బాలెంల అరవింద్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ- రామన్నపేట

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన మండలంలోని ఎంపీపీఎస్ ఎన్నారం గ్రామ పాఠశాలలోని ఉపాధ్యాయులను గ్రామ ప్రజలు శుక్రవారం ప్రపంచ అక్షరాస్యత దినోత్సవంను పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు ఉపాధ్యాయుల సన్మానించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు బి రాజగోపాల్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.రమేష్, వి. శివప్రసాద్, ఎం వెంకటేష్, గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండూరి శంకర్, మోసోజు మహేశ్వర చారి, అంబటి సత్య, అంగన్వాడి వర్కర్లు,పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవ తెలంగాణ-మోత్కూరు

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మోత్కూరు మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్, ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలపై శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవ నిర్వాహకులు పోలీస్, విద్యుత్, మున్సిపల్,గ్రామపంచాయతీల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, మండపాల ఏర్పాటు, మైక్ సెట్ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వానాకాలం కావడంతో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను 11 రోజులు మాత్రమే జరుపుకోవాలని, నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాల కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కూడా తగిన ఏర్పాట్లుచేస్తామని, గణేష్ మండపాలు, నిర్వాహకుల వివరాలను మున్సిపల్, పోలీస్ సిబ్బందికితెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో ఏఈ హుస్సేన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మధుబాబుకు వేముల పరామర్శ

నవతెలంగాణ -రామన్నపేట

ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్‌వేముల వీరేశం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మనోధైర్యంగా ఉండాలని సూచించారు. అంతకుముందు పట్టణ కేంద్రానికి చెందిన దిన పత్రిక విలేఖరి బోయపల్లి యాదయ్య కూతురు వివాహ వేడుకకు, మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కేస శ్రీహరి కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, బొడ్డుపల్లి లింగస్వామి, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, వైద్యం సాయి, సాల్వేర్ ప్రవీణ్, అజార్, కేశవదాసు ఉదయ్, తెల్ల శేఖర్, బాసిత్, గోదాసు శ్రీను పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం శ్రీ.రామకృష్ణ విద్యాలయంలో శ్రీ. కృష్ణాష్టమి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రాజుల.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి సందడి చేశారు . పాఠశాల కరస్పాండెంట్ బండి రాజుల. శంకర్, వైస్ కరస్పాండెంట్ తరిగొప్పుల రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాలి బూడిదైన గుడిసెలు

• మంటల్లో కాలిపోయిన కోళ్లు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలోని రాచకొండ గుట్టల్లో గల సరళ మైసమ్మ దేవాలయం వద్ద గిరిజనులు జొన్న రొట్టెలు చికెన్ అమ్మేందుకు వేసుకున్న గుడిసెలు గురువారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి. గుడిసెల్లో ఉన్న కోళ్లు మంటల్లో కాలిపోయాయి.వేళల్లో ఆస్తి నష్టం జరిగినట్లు గిరిజనులు వాపోతున్నారు.సరళ మైసమ్మ గుడి వద్ద దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం పరిసర ప్రాంత గిరిజనులు జొన్న రొట్టెలు,చికెన్ అమ్మేందుకు నిర్మించుకున్న 6 గుడిసెలు కాలి బూడిద అయ్యాయి. శుక్రవారం తెల్లారి వచ్చి చూసేసరికి గుడిసెలు గుడిసెల్లోని వస్తువులు కోళ్లు కాలిపోయి ఉన్నాయి. ఆందోళనకు గురైన గిరిజనులు దేవాలయ కమిటీ సభ్యులకు రెవిన్యూ అధికారులకు విన్నవించుకున్నారు. ప్రమాదంలో ముంబాయి తండాకు చెందిన మోత్యానాయక్, పకీర, అల్లాపురం కి చెందిన నర్సింహ రాచకొండ కు చెందిన కాట్రోత్ కిషన్ లతోపాటు మరికొంతమంది గిరిజనుల గుడిసెలు కాలి బూడిద అయ్యాయి. తమకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందజేయాలని బాధితులు కోరుతున్నారు.

రైతులకు రుణమాఫీ పత్రాలు పంపిణీ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతు రుణ మాఫీపత్రాలను డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ ఇందిరా ప్రియదర్శిని, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మహేందర్ నాయక్, డైరెక్టర్లు దయ్యాల నరసింహ, గుమ్మడి సురేందర్ రెడ్డి, జిట్ట లక్ష్మా రెడ్డి, మీసాల మల్లేష్ బొక్కా సురేందర్ రెడ్డి, గడ్డం ఎల్లమ్మ, బెల్లంకొండ సురేష్ తుమ్మేటి శ్రీశైలం, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

రామసముద్రం కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని సంగెం గ్రామం నుండి గోకారం రామసముద్రం చెరువు వరకు దివిస్ వారి సౌజన్యంతో చేపట్టిన కాలువ పూడిక తీత, గుర్రపు డెక్క తొలగింపు పనులను స్థానిక వైస్ ఎంపీపీ భాత రాజు ఉమా బాల నరసింహ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా కాల్వ పూడికతీత పనులను దివిస్ వారే నిర్వహిస్తున్నారని దీనివల్ల ఎంతోమందికి రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. దివిస్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో దివిస్ యాజమాన్యం ముందుంటుందని అన్నారు.ఐదు లక్షల అంచనా వ్యయంతో పూడికతీత పనులను చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి సురేందర్, సింగిల్ విండో డైరెక్టర్ ఎన్నాడ సత్యనారాయణ, సంగం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, దివీస్ అధికారులు సాయి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పథకాలు అందేలాచూడాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరులో మండలంలో దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి, వంటి సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆలేరు టౌన్ లో శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్‌చార్జి మొరిగడి శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వల్లూరి సుధాకర్, ఆలేరు మండల అధ్యక్షులు సంఘీ. నవీన్ కుమార్ ,ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి. గంధ మల్ల. కార్తీక్, విసం. యాదగిరి, భైరపక ఉమేష్ , మోటాకొండురు , గోలనుకొండ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -రామన్నపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్‌బండ్ పై ఏర్పాటు చేయాలని రజక సేవా సమితి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్యకోరారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలనినిర్ణయించడం అభినందనీయమన్నారు. రజక సోదరులు ఈనెల 10న చాకలి ఐలమ్మ వర్ధంతిని మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శనివారం | సెప్టెంబర్ 09,2023 | www.navatelangana.com

ఓటరునమోదుపై అవగాహన



నవతెలంగాణ-నాగారం

కొత్త ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమైక్య కార్యాలయం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శుక్రవారం ప్రజలకు విన్నుత పద్ధతిలో ముగ్గుల పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. తహసీల్దార్ బ్రహ్మయ్య ముగ్గులపోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఢీకొత్తపల్లి గ్రామానికి 1000 రూపాయలు,ఫణిగిరి గ్రామానికి 500 రూపాయలు, నాగారం గ్రామానికి 300 రూపాయల నగదును బహుమతిగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.శోభారాణి,ఏపీఎం శోభ, ఆర్‌ఐ లక్ష్మీనారాయణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 08న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మండలంలోని జెడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్‌రావుఅధ్యక్షతన లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి,పూర్వ అధ్యక్షులు కందికొండ శ్రీనివాసరావు, లయన్స్ సభ్యులు గంట రంగారెడ్డి ,లాయర్ విశ్వనాథం, పాఠశాల ఉపాధ్యాయులు నరసాకుమారి పద్మావతి ,శౌరి ,కట్టా వెంకటేశ్వరావు,నర్సింహారావు, కృష్ణప్రసాద్, పీడీ రవి, కల్పన, భవాని,నగేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనకు..

మోక్షమెప్పుడో..?

- పరిశ్రమల వ్యర్థాలతో కలుషితమైన మూసీ
- వ్యాధుల బారిన ప్రజలు
- మూసీ జల కాలుష్య విముక్తికి గోదావరి జలాలే శరణ్యం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

హైదరాబాద్ పరిసర ప్రాంతానికి ఒకప్పుడు మూసీ నది స్వచ్ఛమైన తాగు, సాగునీటిని అందించింది. కాలక్రమేనా పాలకుల నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీల వ్యర్థాలతో మూసీ విషపునదిగా తయారైంది. జలకాలుష్యంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. మూసీని ప్రక్షాళన చేయాలని, గోదావరి జలాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ -భువనగిరి రూరల్

వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీ నది హైదరాబాద్ రంగారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా సూర్యాపేట మీదుగా నల్గొండలోని వాడపల్లిలో కృష్ణా నదిలో కలుస్తుంది. ఇప్పుడు ఇంతవరకు బాగానే ఉన్నా అసలు విషయానికొస్తే మూసీ జల కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ జిల్లాలో పుట్టిన ఈ నది హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలకు సాగునీరుకు జీవనదిగా ఉంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన నది పాలకుల నిర్లక్ష్యం పరిశ్రమల కాలుష్యంతో విషపు నదిగా మారింది.

కాలుష్యానికి గల కారణాలు

మూసీ నది పరివాహక ప్రాంతవెంట 12 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయి. రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అధ్యయనం మేరకు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం నుంచి ప్రతిరోజు మిలియన్ లీటర్ల సాధారణ, పారిశ్రామిక వ్యర్థాలు మూసీలో కలుస్తున్నాయి. రెండు సంవత్సరాల క్రితం దాదాపు 350 మిలియన్ లీటర్ల కాలుష్యం మూసిలో కలిసేది. ఇప్పుడు అది క్రమంగా పెరిగి 1625 మిలియన్ లీటర్లకు చేరుకుంది. అనేక ఫార్మా కంపెనీల నుంచి విడుదలవుతున్న విషపు నీరు, మందుల తయారీ నుంచి వచ్చిన సూపర్ బగ్స్ ఎక్కువ నీటిని కాలుష్యం చేయడానికి దోహదపడుతుంది. ప్రధానంగా పట్టణీకరణ ద్వారా ప్రణాళిక లేని నిర్మాణాల ద్వారా పారిశ్రామిక వ్యర్థాల డంపింగ్ ద్వారా కాలుష్యం ఎక్కువగా పేరుకుపోయింది. నాచారం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద చెరువు పటేల్ చెరువులో శుభ్రపరచిన నీటిని పరిశ్రమల్లో యంత్రాలను చల్లబరిచేందుకు కడిగేందుకు వినియోగిస్తున్నారు.

మూసీ కాలుష్యంపై శాస్త్రవేత్తల అధ్యయనం

104 దేశాలలోని 258ని నదులపై శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహించగా, మూసీ నది ప్రమాదకర నదుల్లో 22వ నదిగా నిలిచింది. మూసీ నీళ్లలో కెమికల్స్ విపరీతంగా పేరుకుపోయాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ నీటిలో 48 రకాల క్రియాశీలక ఔషధ పదార్థాల అనవాళ్లు ఉన్నాయని, యాంటీబయటిక్, ఇలాంటి డిప్రెసెంట్లు ఎక్కువ మోతాదులో ఉన్నాయని వెల్లడించారు.ఈ పరివాహక ప్రాంతంలో 70 కిలోమీటర్ల దాకా నీరు కలుషితమైందని, భూగర్భంలో నలభై మీటర్ల లోతు వరకు కాలుష్యం చేరిపోయిందని, నీటిలో 0.3 మిల్లీగ్రాములు ఉండాల్సిన బయో కెమికల్ ఆక్సిడెంట్లు ఎంజీల నుంచి 185 ఎంజీలకు చేరాయని పరిశోధనలలో తెలిపారు.



యాదాద్రి జిల్లాకు మూసీ నదే సాగునీటికి ఆధారం

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంత హానికరమైన మూసీనది సాగుకు ఆధారం కావడంతో వీధి లేని పరిస్థితిలో రైతులు సాగుకు ఉపయోగిస్తున్నారు. జిల్లాలో బీబీనగర్, పోచంపల్లి, చౌటుప్పల్, భువనగిరి, వలిగొండ, మోత్కూరు, ఆత్మకూరు , రామన్నపేట మండలాలలో మూసీ నదిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. మూసీ నది అనుబంధ కాలువలైన పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి, బునాదిగాని కాలువ, భీమ లింగం కాలువ, అసిఫ్‌నహర్ ద్వారా సాగు చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలు కాలుష్యంతో పోరాటం చేస్తూ తమకు తెలియకుండానే రోగాల బారిన పడుతున్నారు. మూసీ కాలుష్యం పోవాలంటే గోదావరి జలాలను సాధించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుంది.


మూసీ ప్రక్షాళనకు సీపీఐ(ఎం) అలుపెరుగని పోరాటం

మూసినది ప్రక్షాళన కోసం సీపీఐ(ఎం) అనేక సంవత్సరాలుగా ధర్నాలు, రాస్తారోకాలు నిర్వహిస్తున్నది. 2022లో మూసీ జల కాలుష్యం విముక్తి కోసం, ఆయకట్టు ప్రాంతంలోకి గోదావరి కృష్ణ జలాలను కలపాలని డిమాండ్‌తో ఆగస్టు 21 లో సీపీఐ(ఎం)వారం రోజులపాటు పోరు యాత్ర నిర్వహించింది. ఆగస్టు 29, 30, 31 తేదీల్లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టింది. సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో గ్రామాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. సెప్టెంబర్ 5, 6 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహించింది. అనంతరం జిల్లా కేంద్రంలో దీక్షలు చేపట్టి చలో కలెక్టరేట్ కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వాలకు అర్థమయ్యేలా పోరాటాలు నిర్వహించింది.

మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్

మూసీ నది ప్రక్షాళన కోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ హైదరాబాదులో ఏర్పాటుచేసి అక్కడ మాత్రమే కొంతవరకు నీటిని శుద్ధి చేసే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. మూసీ నది మొత్తం ప్రక్షాళన చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ నదుల సంరక్షణ ప్రణాళిక జల శక్తి అభియాన్ లాంటి పథకాలలో మూసీ నదిని చేర్చి వేల కోట్ల నిధులు కేటాయించి మూసి ప్రతి ప్రక్షాళన చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

మూసీ జల కాలుష్య విముక్తికి గోదావరి జలాలే శరణ్యం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్



మూసీ నది విష జలాల విపత్తు నుంచి ఈ ప్రాంత ప్రజల విముక్తి కోసం గోదావరి, కృష్ణా జలాలను వినియోగించడమే సరైన ప్రత్యామ్నాయ మార్గం. గోదావరి నుంచి కాళేశ్వరం ద్వారా 11.39 టీఎంసీలతో బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణం అవుతుంది. ఈ ప్రాజెక్టు ప్రధాన కాలువను విస్తృతపరిచి మూసీ నదిలో నీరు పడకుండా పిల్ల కాలువల ద్వారా పిలాయిపల్లికాల్వ, ధర్మారెడ్డి పల్లి , బునాది గాని కాలువ, భీమ లింగం , ఆసిఫ్ నగర్ కాలువలోకి గోదావరి జలాలను పంపించాలి. వలిగొండ మండలం గోకారం చెరువులోకి లీడర్ ఛానల్ తో నీరు నింపి మినీ రిజర్వాయర్ గా మారిస్తే, రామన్నపేట మండలానికి గోదావరి జిల్లాలు అందే అవకాశం ఉందన్నారు. అసిఫ్‌నహర్ కాలువలోకి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జిల్లాలో అందించాలి. పహిల్వాన్ పురం చెరువు రిజర్వాయర్ గా చేయడం ద్వారా వలిగొండ, మూటకొండూర్, ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ వరకు నీరు అందుతుందన్నారు. భువనగిరి బీబీనగర్ మండలాలకు బస్వాపురం వెళ్లే మెయిన్ కెల్లాల ద్వారా వడపర్తి కత్వా లోనికి నీరు తెచ్చి సాగు తాగునీరు అందించాలని , కృష్ణ నదికి గల ఎస్ ఎల్ బి సి ద్వారా డిండి ఎత్తిపోతల పథకం నుంచి చర్లగూడెం రిజర్వార్ పనులు త్వరితగతిన పూర్తిచేసే నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు నీరు అందించాలి.

వామ్మో దొంగలు..!

- కోదాడలో రోజురోజుకు పెరుగుతున్న దొంగతనాలు... ప్రజలకు రక్షణేది.?
- గత నెలలో వంద తులాల బంగారం చోరీ?

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో దొంగతనాలు విపరీతంగా పెరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.పట్టణంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగానే పోలీస్‌స్టేషన్లు కూడా పెరిగాయి.అదేవిధంగా దొంగతనాలు పెరుగుతున్నాయని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వారిపై ఏదో విధంగా ఫైన్లు వేస్తూ ఆర్థికంగా దోపిడీ చేస్తూ ఉంటే మరోవైపు దొంగలు రాత్రి పగలు తేడా లేకుండా దొంగతనం చేసి భయపెడుతున్నారు.పట్టణంలో గురువారం శ్రీనివాసనగర్‌లో పల్సర్ బైక్ కింద పడుతుందనడంతో సమీపంలో ఉన్న వ్యక్తి దగ్గరకు వచ్చి వాహనాన్ని లేపే క్రమంలో అతని జేబులో ఉన్న మొబైల్ కిందబడడంతో దానిని గుంజుకుని వ్యక్తిని తోసి ద్విచక్ర వాహనంతో సహా సినీఫక్కీలో లాగా పరారయ్యాడు.అందరూ చూస్తుండగా జరగడంతో ఒకింత భయాందోళనకు గురయ్యారు. గత నెలలో పట్టణంలో సుమారు వంద



తులాల బంగారం దొంగతనం జరిగి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. టీచర్స్ కాలనీలో పట్టపగలే దొంగలు ఓ ఇంట్లో చొరబడి దొంగతనం చేస్తుండగా స్థానికుడు దొంగలను ప్రశ్నించడంతో తుపాకీ చూపించి వ్యక్తులను భయపెట్టారు. పట్టణంలోని భవానినగర్‌లో 35 తులాల బంగారం సుమారు రెండున్నర లక్షల రూపాయల నగదు గుర్తుతెలియని దుండగులు అపహరించుకుపోయారు. మున్సిపల్ ఏఈ ఇంట్లో దొంగలు చొరబడి సుమారు 30 తులాల బంగారం కొంత నగదు దొంగలు అపహరించుకుపోయారు. అదేవిధంగా ప్రధాన రహదారిపై ఓ దుకాణదారుడి ఇంట్లో తెల్లవారుజామున జరిగిన దొంగతనంలో ఇంట్లో సుమారు రూ.10 లక్షల నగదును అపహరించుకుపోయారు.ఈ ఒక్క దొంగతనాన్ని పోలీసులు చేధించి ప్రెస్‌మీట్ పెట్టారు.దొంగలకు తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా మారాయి.అంతేకాకుండా సీసీ కెమెరాలు ఉన్నా కానీ భయపడకుండా దొంగతనాలు చేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల వరుస దొంగతనాలు పట్టణంలో జరగడంతో సిసి కెమెరాలు ఏర్పాటు కోసం సమావేశం కూడా ఏర్పాటు చేశారంటే పరిస్థితి దారుణంగా తయారైందని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు. పోలీస్ స్టేషన్ దాకా వెళ్లిన కేసులు మాత్రమే ఇది ఇంకా ఫిర్యాదు చేయని కేసు లు చాలా ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. పోలీసు పహారా లోపం వల్లనే ఇలా దొంగతనాలు అధికమవుతున్నాయని పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు. అధికారులు స్పందించి నిఘా పెంచాలని నిఘా నేత్రాలు కూడా పెంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

- సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెడితే కఠిన చర్యలు
కలెక్టర్ కర్ణన్
- విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి
- ఎస్పీ అపూర్వరావు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మత సామరస్యానికి ప్రతీకగా శాంతి యుత వాతావరణంలో జిల్లాలో వినాయక చవితి, మిలాదున్ నబీ పండుగలు జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక చవితి పండుగ నిర్వహణపై శాంతి సంఘం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా ఒకరి పండగలను, ఆచారాలను వేరొకరు గౌరవిస్తూ పండగలను ప్రశాంతంగా నిర్వహించడం మన జిల్లా ప్రత్యేకత అని, వచ్చే వినాయక చవితి, మిలాద్ నబి పండుగలను అందరూ ప్రశాంత, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేలా సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు. వినాయక చవితి 18న ఉన్నందున ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ప్రజలను కోరుతూ అధికారులు అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అందులో భాగంగా రోడ్ల మరమ్మతులు, స్ట్రీట్ లైట్స్, విద్యుత్ వైర్లు సరిచేయడం, మొదలగు పనులు సంబంధిత అధికారులు వెంటనే చేయాలన్నారు. అదే విధంగా మునిసిపల్, పంచాయతీ లలో పారిశుధ్య చర్యలు, నిమజ్జనం చేసే ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం ఏర్పాట్లు, ఇతర శాఖల అధికారులను సమన్వయ పరిచే బాధ్యత అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చూడాలని కోరారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా ప్రతి గణేష్ మండపం వద్ద తులసి మొక్కలను పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో తులసి మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో మతాలను, వ్యక్తులను కించపరుస్తూ పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం తేది నిర్ణ యించి జిల్లా వ్యాప్తంగా ఒకే తేదీన నిమజ్జనం జరిగేలా చొరవ చూపాలన్నారు.

ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్‌శాఖ అనుమతి పొందాలని తెలిపారు. ప్రతి విగ్రహం వద్ద విధిగా ఫైర్ సేఫ్టీ మొదలగు అంశాలకు ప్రాధాన్యతలు ఇవ్వాలని కోరారు. ప్రతి గణేష్ మండపాన్ని జియో టాకింగ్ ద్వారా అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. గణేష్ మండపాల వద్ద విధిగా కమిటీ సభ్యులతో పాటు పోలీస్ సిబ్బంది కూడా ఉంటారని ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ చేస్తూ బందోబస్తును పర్యవేక్షిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఇటీవల మృతి చెందిన పీస్ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు ఓరుగంటి రాములు మృతి చెందిన సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె. శ్రీనివాస్, శాంతి కమిటీ సెక్రెటరీ హఫీజ్ ఖాన్, సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, సలీం, పిచ్చయ్య, నర్సిరెడ్డి, హషం, గౌస్ మొయినుద్దీన్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నేతి రఘుపతి, కార్యదర్శి మామిడి శ్రావణ్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ రమణాచారి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

యూరియా కోసం గంటల కొద్దీ వరుసలో నిల్చోని ఎదురు చూసి, అంతసేపు వేచి ఉన్నా.. యూరియా లభించక పోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇదే పరిస్థితి మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు యూరియా కోసం రైతులు ఎదురు చూడగా అప్పటికి అందకపోవడంతో, అంతేకాక ఎన్ని యూరియా బస్తాలు అవసరం ఉన్నా ఒక్క రైతుకు కేవలం మూడు బస్తాలే ఇస్తున్నారని తీవ్ర అసంతృప్తితో ఉన్న రైతన్నలు పీఏసీఎస్ కార్యాలయం ఎదుట గల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై వాహనాలతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగింది. అనంతరం పోలీసుల జోక్యంతో రైతులు రాస్తారోకోను విరమించారు.అనంతరం రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యూరియా అందరూ రైతులకు సరిపడా అందజేయాలని కోరుతున్నారు.

హమాలీలు అందుబాటులో లేరు
పీఏసీఎస్ సీఈఓ- సోమ్లానాయక్

హమాలీలలో ఒకరు చనిపోవడంతో హమాలీలంతా ఆయన్ను చూసేందుకు వెళ్ళారు. రైతులకు అది వివరించి చెప్పినా ధర్నా నిర్వహించారు.యూరియా సరిపడా నిల్వ ఉంది. అవసరాల మేరకు మళ్ళీ ఆర్డర్ పెట్టి తెప్పిస్తున్నాం.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రమాదకరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

దేశంలో జమిలి ఎన్నికలు తీసుకువచ్చి ప్రజాస్వామిక వ్యవస్థ స్థానంలో నియంతృత్వ పాశవిక వ్యవస్థను కేంద్రంలో, అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకువచ్చే కుట్రలో భాగమే జమిలి ఎన్నికలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. హుజూర్‌నగర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకు నియంతృత్వ విధానాల ద్వారా బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు.బీజేపీ, మనువాద, కార్పొరేట్ ఎజెండాను అమలు చేస్తుందన్నారు. దేశంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమైందని విమర్శించారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చందాల భిక్షం,షేక్‌ఖాశీం,ఎల్లంశెట్టి, వీరస్వామి, నెట్టెంవెంకటేశ్వర్లు, సిద్దిల వెంకటయ్య పాల్గొన్నారు.

పేదలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు మైనార్టీ బంధు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-దేవరకొండ

పేదలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మైనార్టీ బంధు అందిస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 27మంది మైనార్టీలకు చెక్కులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడంతో పాటు మైనార్టీల సంక్షేమంలోనూ తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు వంగల ప్రతాప్‌రెడ్డి, మాధవరం సునీతజనార్ధన్‌రావు, జడ్పీటీసీ సలహాదారులు మారుపాకుల సురేష్‌గౌడ్, పసునూరి యుగేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ రహత్ అలీ, వైస్ ఎంపీపీ చింతపల్ల సుభాష్, పీఏసీఎస్ చైర్మెన్‌లు ముక్కమల్ల బాలయ్య, వెల్లుగురి వల్లపురెడ్డి, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించి మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ప్రథమ బహుమతి వెంపటి గ్రామానికి చెందిన కోరుకొప్పుల ఉమారాణి, ద్వితీయ బహుమతి సంగెం గ్రామానికి చెందిన మల్యాల సుజాత తృతీయ బహుమతి తూర్పుగూడెం గ్రామానికి చెందిన జమున గెలుపొందగా సర్టిఫికెట్ ప్రదానం చేసి ప్రైజ్ మనీ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, ఏపీఎం నరసయ్య, ఏపీవో కృష్ణ,సీసీలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-వలిగొండ

సంగారెడ్డి జిల్లాలో గురువారం అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం, ఇతర సభ్యులపై ఏబీవీపీ గుండాలు దాడిచేయడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఏబీవీపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నేటి నుండి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయి. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదల ఓర్వలేని మతోన్మాద ఏబీవీపీ ఈ సమావేశాలు అడ్డుకునేందుకు పక్కా ప్రణాళికతో కర్రలతో, రాళ్ళతో దాడి చేశారన్నారు. ప్లీనరీ ఏర్పాట్లులలో జెండాలు,బ్యానర్స్ కడుతుంటే కావాలని గొడవ సృష్టించి రాళ్లతో జిల్లా కార్యదర్శి రమేష్ పై, జిల్లా నాయకత్వం పై తీవ్రంగా దాడిచేశారన్నారు. విద్యార్థి సమస్యలపై చేతనైతే పోరాడాలి, కానీ పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై దాడి చేసి ఎదుగుదలను అడ్డుకోవాలని అనుకుంటే చరిత్రలో ఎం జరిగిందో ఏబీవీపీ తెలుసుకోవాలన్నారు. ఏబీవీపీ గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్,బాలు,వంశీ,శిరీష,నవ్య,కావ్య,తదితరులు పాల్గొన్నారు .

ఆలేరుటౌన్ : సంగారెడ్డి జిల్లాలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం, ఇతర సభ్యులపై ఏబీవీపీ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ గురువారం రాత్రి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో , ఈనెల 8 నుండి 10 వరకు జరగనున్న సంఘం రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయడం కోసం బ్యానర్లు కడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, రమేష్, జిల్లా నాయకత్వం పైన దాడి చేసి, చంపే ప్రయత్నం చేసిన ఏబీవీపీ గుండాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కందుల. నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంతి. విక్రమ్,కాముని ప్రణయ్,ఉదయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి బరిలో విజయ్‌కిషోర్

నవతెలంగాణ-మోతె

తుంగతుర్తి బరిలో కాంగ్రెస్ తరపున మండలంలోని నర్సింహపురం గ్రామానికి చెందిన సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే తనయుడు దోసపాటి విజయ్‌కిషోర్ నిల్వనున్నట్టు సమాచారం శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.సన్మానించిన వారిలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ ఆయన కుమారుడు దోసపాటి విజయ్‌కిషోర్ సూర్యాపేట జిల్లా ఏబియాడబ్ల్యూ ఈసీ చైర్మెన్ దోసపాటి చిరంజీవి ఉన్నారు.

ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -తిరుమలగిరి

ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రమణారెడ్డి అన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల విధుల్లో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై ఫోటో ఎలక్ట్రోరల్ రోల్ స్పెషల్ సమ్మరీ రివిజన్ -2023 పై బీఎల్‌వోలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి 40 మంది బీఎల్ఓలు హాజరయ్యారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ అక్టోబర్ 1 వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కొత్త ఓట్ల నమోదులో తొలగింపులు కచ్చితమైన ఆధారాలు ఉంటేనే బీఎల్వోలు మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు.బీఎల్ఓ యాప్‌ను ఏ విధంగా ఉపయోగించాలో వివరించారు. స్పష్టమైన ఎలక్ట్రో రోల్ చక్కగా తయారు చేసి పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలన్నారు.

ఎన్నికల ప్రక్రియలో గేయ రచన పోటీలు

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



రాష్ట్ర ఎన్నికల సంఘం యువతను పెద్ద ఎత్తున ఎన్నికల ప్రక్రియలో మిళితం చేసే కార్యక్రమంలో భాగంగా స్కూళ్లు, కాలేజీలలో నాటకం, పద్యరచన గేయ రచన పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా నాటక ప్రదర్శన రెండు కేటగిరీలలో 9 నుండి12 తరగతి వరకు భవిష్యత్తు ఓటర్లను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలు ఇంటర్ కాలేజీలు, అలాగే యువ ఓటర్లను దృష్టిలో ఉంచుకొని కళాశాలల నుంచి ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇతివృత్తం యువ, పట్టణ ఓటర్లు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొనేలా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నైతికంగా ఓటు వేయడం, ేస ్వ చా ్ఛ యి ౖ ు ు తా ే వాతావరణంలో ఓటు వేసే విధానాలపై అవగాహన కలిగించేవిగా నాటక ప్రదర్శన మంచి క్వాలిటీతో వీడియో పంపాల్సి ఉంటుందని తెలిపారు.మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.8వేలు, మూడవ బహుమతి రూ.5వేలు ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్లను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి కేటగిరిలో పద్యాలు, పాటలుకోసం విద్యార్థులలో పోటీ ఉంటుందని తెలిపారు. ఎంట్రీలను సెప్టెంబర్ 25 లోగా 9,10 తరగతి విద్యార్థులు జిల్లా విద్యాధికారి కి, ఇంటర్ విద్యార్థులు ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ గారికి, డిగ్రీ విద్యార్థులు నోడల్ ఆఫీసర్ డిగ్రీ గారికి సమర్పించాలని, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ భాషలలో పంపవచ్చునని తెలిపారు.ఉత్తమ ఎంట్రీ లను ప్రైజ్ మనీతో పాటు రాష్ట్ర స్థాయిలో పోటీకి పంపబడుతుందని తెలిపారు.



ఓటమి విజయానికి నాంది

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడలలో వచ్చే ఓటమిని విజయానికి నాందిగా మార్చుకుని క్రీడాకారులు పైపైకి ఎదగాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక ఎస్‌జీఎం క్రికెట్ అకాడమీ మైదానంలో క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత జీవితంలో ఎదగడానికి క్రీడాస్ఫూర్తి ఉపయోగకరమన్నారు.ఇటీవలకాలంలో చిన్నచిన్న కారణాలకు యువత అఘాయిత్యాలకు పాల్పడడానికి కారణం క్రీడలు ఆడకపోవడమేనన్నారు.ఈ సందర్భంగా మంత్రి మరోసారి బ్యాట్ ను ఝలుపించి తనలోని క్రికెట్ ప్రతిభను చాటారు. బ్యాట్ తీకుకుని గ్రౌండ్ నలువైపులా బంతిని బాదుతూ సందడి చేశారు.మెడికల్ కాలేజీ, ప్రభుత్వ హాస్పిటల్ టీమ్‌లకు టాస్ వేసిన మంత్రి ఇరు జట్ల కు విషెస్‌ను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకట్ నారాయణగౌడ్, గ్రంథాలయ జిల్లా చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం సత్యనారాయణరెడ్డి, జీవన్‌రెడ్డి, వీరబాబు, ముదిరెడ్డి సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేకపోతుల సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజల బతుకులు మారలే...

- ప్రజా ప్రతినిధులే కోట్లు గడించారు..
- బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

తెలంగాణ వచ్చిందికానీ ప్రజల బతుకులు మారలేదు.. ప్రజా ప్రతినిధులు వందల కోట్లకు పడిగెత్తారు అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య ఆరోపించారు. యాదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన 30దళితకుంబాలు శుక్రవారం యదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీర్ల ఐలయ్య సమక్షంలో ఆపార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత సోదరులు బీఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నా కానీ వారికి దగ్గరున్న, పైరవీలు చేసుకున్న వారికే దళిత బంధు ఇచ్చారని ఆరోపించారు. వారు చేస్తున్న రాజకీయం చూడలేక పార్టీలో ఉన్న జరిగే మోసాలను చూడలకే కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో మబ్బు యాదగిరి, బద్దుల ఎల్లయ్య, మబ్బు పెద్ద యాదయ్య, ఎర్రబాష, తుంగ నవీన్ కుమార్, మబ్బు నరేష్, ఎర్ర నరసింహ, ఎర్ర నరసింహ, ఎర్ర సమ్మయ్య, బత్తుల మల్లయ్య, మబ్బు మహేష్, మబ్బు లక్ష్మీ నరసయ్య , మబ్బు లక్ష్మమ్మ, మబ్బు గోపాలు, నక్క రాములు, గడ్డం వెంకటయ్య, ఎర్ర శ్రీను, గురుకు నరసింహ, కట్కూరు చంద్రయ్య, మబ్బు నరసింహ, పొదల నరసయ్య, మబ్బు ఉమేష్, నక్క యాదమ్మ, మబ్బు మాతయ్య, బత్తుల సోమక్క, బత్తుల కృష్ణమ్మ, మబ్బు లక్ష్మి, మబ్బు శోభ, గడ్డంనాంశారమ్మ గడ్డం అనిత ఉన్నారు.

మునుగోడు పేరు గొప్ప ఊరు దిబ్బ..

- మునుగోడుకు మిగిలినది ఎమ్మెల్యే ఆఫీసేనా...?
- సర్పంచ్ మిర్యాల వెంకన్న

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజవర్గ కేంద్రమైనప్పటికీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మునుగోడు నియోజవర్గమును పాలించిన పాలకులు తయారు చేశారని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్ కేంద్రంలో ఒక్క ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేస్తే మునుగోడు మండలంకు అన్ని వసతులు ఉన్నట్లేనా అని ప్రశ్నించారు..? రెండోసారి ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ ప్రతి నియోజకవర్గ కేంద్రానికి 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చి హైదరాబాదుకు కూత వేటు దూరంలో ఉన్న చౌటుప్పల్ మండలంకు వంద పడకల ఆస్పత్రిని కేటాయించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. చివరిగా మునుగోడు మండలంకు రెవిన్యూ డివిజన్‌ను కేటాయిస్తారేమోనని ఆశపడి ఎదురుచూసిన మునుగోడు మండల ప్రజలను నిరాశకు గురిచేసి చండూరు మండలంకు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంను తీవ్రంగా ఖండించారు. మునుగోడు మండలంలో చెప్పుకునేందుకు మిగిలిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును కూడా చండూరుకు మార్చి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ భవనంలో కాలేజీని ఏర్పరిస్తే నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి మునుగోడుకు రెవిన్యూ డివిజన్ కేటాయించకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు.

బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్లివ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు సముచిత స్థానం కల్పించి 60 ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మానిక్‌రావు ఠాక్రేను హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతి పత్రం సమర్పించినట్లు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి బీసీలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని గుర్తు చేశారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అలా చూడకుండా అధిక శాతం బీసీలకు టిక్కెట్లు ఇచ్చి బీసీల పార్టీ అని నిరూపించుకోవాలని కోరారు. బీసీల సమస్యలు అన్ని విని సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా బీసీలకు ఎమ్మెల్యే టిక్కెట్ల కేటాయింపులో న్యాయం చేస్తానని మానిక్ రావు ఠాక్రే హామీ ఇచ్చారని తెలిపారు.

బంగారు తెలంగాణ కోసం అందరూ పాటుపడాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీఎం కేసీఆర్ కలలు కన్నా బంగారు తెలంగాణ కోసం అందరూ పాటుపడాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. శుక్రవారం నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్కుమల్ల జ్యోతి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.9 ఏండ్లకాలంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపించామన్నారు.వరుసగా 19సార్లు నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీళ్లు ఇచ్చినా ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు.మండలంలోని రామగిరి నుంచి మూసీఒడ్డు తండాకు రోడ్డు నిర్మాణం కోసం రూ.70 కోట్లు మంజూరు చేసామని, టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామన్నారు.విద్యారంగంలో తెలంగాణ ప్రభుత్వంముందంజలో ఉందని,ఒక గురుకుల విద్యార్థి పై ప్రభుత్వము ఒక లక్ష 50 వేల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.అనంతరం మండలంలోని గ్రామపంచాయతీలలో రెగ్యులర్ అయిన పంచాయతీ కార్యదర్శులను ఎమ్మెల్యే సన్మానించారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నరసయ్య, వైస్ ఎంపీపీ తాళ్లూరు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో పి.శంకరయ్య, మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు పవిత్ర మైనది



- మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ఓటుహక్కు ఎంతో ప్రాముఖ్యమైనదని,ఆ హక్కును సద్వినియోగం చేసుకోవాలే తప్ప దుర్వినియోగం చేయొద్దని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి అన్నారు.ఓటుహక్కుపై ప్రజలను చైతన్యపర్చడంలో భాగంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహిళాసంఘాల సభ్యులకు రంగవల్లి కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ఎన్నికల సంఘం జారీ చేసిన సర్టిఫికెట్స్‌ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్.ప్రసాద్,టీఎంసీ శ్వేత, సీఓలు రోజా,సువర్ణ,మహిళా సంఘాల ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినింయోగించుకోవాలి

- ఆర్డీఓ ఎన్.రవి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు... ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్లగొండ ఆర్డీఓ ఎన్.రవి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్జీ కళాశాలలో ఓటర్ విద్య, ఎన్నికల భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఫామ్ 6, 7, 8 ల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరంజెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ ఘనశ్యాం, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, నల్లగొండ ఎలక్షన్ డీటీ ఆర్.రామకృష్ణ పాల్గొన్నారు



సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కార్ ధ్యేయం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్ పార్టీలోకి స్వచందంగా వస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘానికి చెందిన 100 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనముగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయానికి ప్రహరీ గోడ ఫ్లోరింగ్ చేయిస్తామన్నారు. ఇంకా మిగిలి ఉన్న చోట సీసీ రోడ్, డ్రైయినేజి నిర్మాణం చేపడతామన్నారు. ముదిరాజ్ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో సంద్ర నగేష్ ఆధ్వర్యంలో సంద్ర రాంచంద్రు, నరేష్, కొరివి ఆంజనేయులు, మేడరపు ఆంజనేయులు, కొప్పు సతీష్, సంద్ర సైదులు, జిల్లా నాగయ్య, జిల్లా వెంకన్న తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, రాచకొండ శ్రవణ్, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు వనం చందర్‌రావు, సిలివేరు ప్రభాకర్, గొనె నర్సింహ్మారావు, దోసపాటి వెంకట్ నారాయణ, జిల్లా జానయ్య, సుదర్శన్, గాదె భవాని, కొమ్ము వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-దేవరకొండ

బీఆఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన 30మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పుగంటి ప్రశాంత్‌రావు, కో-అప్షన్ సభ్యులు జంగిర్, బొడ్డుపల్లి విష్ణు, అంజల్‌రావు, సూరి, సైదులు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా పనిచేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా మహిళా సమాఖ్యలు పనిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా మహిళా సమాఖ్య వార్షిక సర్వ సభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వార్షిక ప్రగతి, ఆడిట్ నివేదిక ఆమోదం, జమ ఖర్చులు, 2023-24 సంవత్సరానికి కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 17 మండల సమాఖ్యలతో, 1,55,234 మంది సభ్యులతో 14842 సంఘాలు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. బ్యాంక్ లింకేజీ ద్వారా 2022-23 సంవత్సరానికి వివిధ బ్యాంకుల ద్వారా 12575 సంఘాలకు 586 కోట్ల 15 లక్షల లక్ష్యానికి గాను 8451 సంఘాలకు 488 కోట్ల 83 లక్షలు అందించి 83.40 శాతం లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. 2023- 24 సంవత్సరానికి సంబంధించి 10693 సంఘాలకు 511 కోట్ల 86 లక్షల రూపాయల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 214 కోట్ల 61 లక్షలు అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి సంబంధించి 2022-23 సంవత్సరానికి గాను 58 కోట్ల 70 లక్షలు అందించి 72 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. దివ్యాంగులకు సంబంధించి 2022-23 సంవత్సరంలో సదరన్ క్యాంప్లు ఏర్పాటు చేసి 1761 మందికి నిర్ధారణ పరీక్షలు చేసి 1488 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందని, 2023-24 సంవత్సరంలో సదరన్ క్యాంపుల ఏర్పాటుతో 1397 మందికి పరీక్షలు నిర్వహించి 954 మందిని అర్హులుగా గుర్తించినట్టు తెలిపారు. పశు ఆధారిత జీవనోపాదుల కింద 2023-24 సంవత్సరంలో 1529 యూనిట్స్ గ్రౌండింగ్ చేపట్టడం జరిగిందని. తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ అభివృద్ధిలో ఇప్పటి వరకు 121 మంది సభ్యులకు 3 కోట్ల 46 లక్షల బ్యాంక్ రుణాలు అందించి యూనిట్‌గా గ్రౌండింగ్ చేసినట్టు తెలిపారు. వ్యవసాయేతర జీవనోపాదుల కింద మహిళా సంఘాల ఆధ్వర్యంలో మద్దతు ధర ప్రకారం ఖరీఫ్ సీజన్‌లో 83 కేంద్రాల ద్వారా రైతుల నుండి 160 కోట్లు విలువ చేసే వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. రబీ సీజనులో 81 సెంటర్ల ద్వారా 213 కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. మహిళా సమాఖ్యలు సదరన్ క్యాంపులు, తల్లి పాల వారోత్సవాలు, ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు, చిన్న పిల్లలు, గర్భిణులు, మహిళలకు పోషణ సంబంధించిన అవగాహనా కార్యక్రమాలు, మెగా జాబ్ మేళా, విత్తన బంతుల తయారీ, హరితహారం, పెన్షన్ కొరకు అర్హులైన ఒంటరి మహిళ గుర్తింపు తదితర కార్యక్రమాలలో జిల్లా సమాఖ్య నుండి చిన్న సంఘం సభ్యుల వరకు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మేకల రేణుక, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

'మునుగోడుపై కపట ప్రేమ'

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన ఎలాంటి వసతులను కల్పించకుండా మునుగోడు మండలంపైన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమితి తల్లి ప్రేమను చూపిస్తున్నారని అఖిలపక్షాల నాయకులు ఆరోపించారు. శుక్రవారం మునుగోడు మండలంను రెవిన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు రెవిన్యూ డివిజన్‌పై పునర్ ఆలోచన చేసి మునుగోడు మండలంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్ల యాదయ్య తోట నరసింహచారి. పందుల సురేష్, మందుల సైదులు, కే.ఉదయ్ కృష్ణ, ముచ్చపోతుల నరసింహ,నక్క వెంకన్న, ఉప్పునూతల లింగుస్వామి, జక్కలి ముత్యాలు, కుంభం చెన్నారెడ్డి, దాసరి గోవర్ధన్‌యాదవ్, జడిగం సతీష్, పులకరం శివ తదితరులు పాల్గొన్నారు.



సమగ్రశిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులకు బీఎస్పీ మద్దతు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షా కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమం టైం స్కేల్ అమలు చేసి ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయుట గురించి గత ఐదు రోజులుగా నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీపంలో చేస్తున్న రిలే నిరావాహిక సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా, నల్గొండ అసెంబ్లీ నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. నిరాహార దీక్షను ఉద్దేశించి బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటపాక యాదగిరి, జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎస్‌కే. చాంద్ పాష, నల్లగొండ అసెంబ్లీ ఇన్‌చార్జిలు కొల్లోజు వినోదాచారి, చింత శివరామకృష్ణ, నల్లగొండ అసెంబ్లీ అధ్యక్షులు దున్న లింగస్వామి, టౌన్ అధ్యక్షులు బొజ్జ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

'క్లబ్‌ను మినీ స్టేడియంగా మార్చాలి'

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో గల ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌ను ఇండోర్ స్టేడియంగా నిర్మించాలని బీఆర్ఎస్ నాయకులు రాంబాబు అన్నారు. శుక్రవారం హిల్ కాలనీలోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ పరిశీలించి ఆయన మాట్లాడారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ కూడా అన్యాక్రాంతం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా మినీ ఇండోర్ స్టేడియంగా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపెర్వైజర్ లీలాకుమారి అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మమత ఆదేశానుసారం శుక్రవారం ప్రకాష్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు స్థానికంగా దొరికే ఆహారపదార్థాల ఆవశ్యకత గురించి, పోషకాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ లక్ష్మి ప్రసన్న, శిరీష, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, షబానాబేగం పాల్గొన్నారు.

ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వెంకటరామ వైద్యశాలలో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రోగ్రాం చైర్మెన్ డాక్టర్ ఆర్.వీరబ్రహ్మం ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు 10 మందికి ఉదయం 6:30 నుండి 7:30 వరకు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, డిస్ట్రిక్ కమిటీ చైర్మెన్లు బొల్లం శోభాకృష్ణమూర్తి, నెమరుగొమ్ముల రామ్మోహన్‌రావు, క్లబ్ కోశాధికారి వరకాంతం నారాయణరెడ్డి, ఆడెపు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దైద లింగమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ దైద పరమేశం మాతృమూర్తి దైద లింగమ్మ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వహక కార్యదర్శి దైద రవీందర్ వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పాత నాంపల్లి తాలూకాలో భాగంగా ఉన్న చింతపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు మండలాలను కలిపి నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు రెవిన్యూ డివిజన్‌లో నాంపల్లి మండలాన్ని కలపడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లో చండూరు రెవిన్యూ డివిజన్‌లో నాంపల్లి మండలాన్ని కలపకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వనర్ ఊరిపక్క వెంకటయ్య, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లేటి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెపాక వేలాద్రి, నాంపల్లి సంజీవ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలో గత 15 రోజులుగా రైతులకు యూరియా దొరకకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం కొండమల్లేపల్లి రైతు సహకార సంఘం కేంద్రానికి సొసైటీ ద్వారా 20 టన్నుల యూరియా రావడంతో విషయం తెలుసుకున్న రైతులు వందల సంఖ్యలో సొసైటీ కేంద్రానికి రావడంతో వచ్చిన రైతులకు సొసైటీ నిర్వాహకులు క్యూ పద్ధతి ద్వారా పోలీసు బందోబస్తు నడుమ రైతుకు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్‌పై తంబు తీసుకొని ప్రతి రైతుకు మూడు బస్తాల చొప్పున 150 మంది రైతులకు యూరియాను అందజేశారు. ఈ సందర్భంగా సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఎవరు ఇబ్బందులు పడవద్దని నేడు మరో నలబై టన్నుల యూరియా వస్తుందని వచ్చిన యూరియాను ప్రతి రైతుకు అందజేస్తామన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలో గత నెల ఆగస్టు 16వ తేదీన పిచ్చికుక్క దాడి చేసిన ఘటనలో చిన్నారి నిహారిక పరిస్థితి విషమంగా ఉంది. ఒకటి రెండు చోట్ల కాకుండా ఏకంగా కొంత దూరం వరకు చిన్నారిని ఈడ్చుకుంటూ వెళ్లి అనేక చోట్ల గాయపరచడంతో విషం తలకెక్కి చిన్నారి నిహారిక కోమాలోకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నారి నిహారికను నినన్ దాసరి నల్లగొండ పట్టణంలోని నాగం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి ధైర్యాన్ని అందజేశారు.

చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించాలి

నవతెలంగాణ-మునుగోడు

సెప్టెంబర్ 10న తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత సాకలి ఐలమ్మ వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రజక హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు పగిళ్ల సత్యం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకుల హక్కుల కోసం, రాజ్యాధికారాల కోసం పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు భూతరాజు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి రేవల్లి సైదులు, ఆర్గనైజర్ రేవెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు కేసీఆర్

నవతెలంగాణ-మునుగోడు

అనారోగ్యంతో అవస్థలు పడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలనే లక్ష్యంతో ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపద్బాంధవుడుగా సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారని బీఆర్ఎస్ మండల యువజన నాయకులు పగిళ్ళ రాము అన్నారు. శుక్రవారం పులిపలుపుల గ్రామానికి చెందిన బొడ్డుపల్లి పార్వతమ్మ అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా ఉండేందుకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన 22 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొలుగూరి లింగయ్య , మండలం కో ఆప్షన్ ఎండీ రఫీక్ , వార్డు మెంబెర్స్ జనగాం నర్సింహా , బోలుగురి శ్రీను, గోలి నర్సింహా ,మునుగోటి శ్రీను యువజన నాయకులు మహేష్ లింగస్వామి, భాను, నరేష్, శంకర్ తదితరులు పాల్గోన్నారు.

ముస్లిం మైనార్టీలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ముస్లిం మైనారిటీ స్థితిగతులపై ఆర్థిక సర్వే నిర్వహించి, 20 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ యూసఫ్ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు 20 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 2200 కోట్ల రూపాయల లబ్ధి పొందే వారు కేవలం 20 శాతం మంది మాత్రమే ఉన్నారని, తెలంగాణలో 80 శాతానికి పైగా ముస్లిం మైనార్టీలు నేటికీ కటిక దరిద్రాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. సాధరన జీవన అవసరాలు తీర్చే ఆదాయ వనరులు, ఉపాధి అవకాశాలను లేక మానసిక శోభకు గురై వృద్ధాప్యం కంటే ముందే మరణిస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల చదువు కోసం ఉన్నత ప్రమాణాలతో కూడిన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50శాతం రాయితీ ఇవ్వాలని, అందుకు సంబంధించి ప్రభుత్వం జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. సబ్ ప్లాన్ ద్వారా ఆర్థిక ప్రణాళికను రూపొందించి ముస్లింలకు శాశ్వత ఉపాధి కల్పించే విధంగా చూడాలని పేర్కొన్నారు. మైనార్టీలకు రాజకీయపరమైన రిజర్వేషన్లు కల్పించాలని, సబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంపొందించుటకు 100 శాతం సబ్సిడీని అందివ్వాలని డిమాండ్ చేశారు.



కలిసి ఉందాం ...బీఆర్ఎస్‌ను ఓడిద్దాం

- విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఈటెల రాజేందర్

నవతెలంగాణ-దేవరకొండ

కలిసి ఉందా... వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిద్దాం అని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం స్థానిక సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వమించిన బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈటెల రాజేందర్ పాల్గొన్న సమావేశానికి ఒక వర్గం బీజేపీ నాయకులను పిలవకపోవడంతో బీజేపీ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్‌యాదవ్, నీలా రవికుమార్ ఆధ్వర్యంలో బల ప్రదర్శన నిర్వహించి, సమావేశం హాల్లోకి వచ్చారు. దీంతో ఈటెల రాజేందర్ వారిని ఆహ్వానించి స్టేజి పైన కూర్చోవాలని సూచించినప్పటికీ వారు వెళ్లకుండా నిరసన తెలుపుతూ క్రింద కార్యకర్తల మధ్య కూర్చున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన చూశాం.... పది ఏండ్ల బీఆర్ఎస్ పాలన చూసాం వచ్చే ఎన్నికలలో బీజేపీ పాలన చూడాలని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టీ నియోజకవర్గాల చైర్మెన్ గరికపాటి మోహన్‌రావు, కోఆర్డినేటర్ చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ఆర్టీసీ నాయకులు అశ్వత్థామరెడ్డి, కర్నాటి సురేష్, కేతవత్ లాలునాయక్, రవికుమార్, గార్లపాటి జితేందర్, కళ్యాణ్ నాయక్, అంకురి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కళ్యాణ కానుక అందజేత

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని రావులపెంట గ్రామంలో ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్న శ్రీరామ కళ్యాణ కానుకను గ్రామానికి చెందిన అవిరెండ్ల చిన్న సైదులు కుటుంబానికి శుక్రవారం అందజేశారు. గ్రామంలో ప్రతి కుటుంబంలోని ఆడపిల్లల వివాహానికి కల్యాణ కానుక అందజేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చందనబోయిన చంద్రయ్య, ఉపసర్పంచ్ తరి సైదులు, కొప్పుల వెంకటేశ్వర్లు, అజయ్, రాము, క్రాంతి, సైదులు, శీలం జగన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల భవన స్థల పరిశీలన

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సుశృత గ్రామీణ వైద్యుల సంఘ భవనం స్థలాన్ని పరిశీలించారు. అతి త్వరలో ఎమ్మెల్యే చేతులమీదుగా శంకుస్థాపన చేసి భవన నిర్మాణ కార్యక్రమం చేయనున్నట్టు చైర్మెన్ తెలిపారు. సంఘ సభ్యులు ఎమ్మెల్యే, చైర్మెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోనుగోటి హనుమంతరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు డీఎస్ఎన్ చారి, ఆర్ఐ, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, కౌన్సిలర్స్ కృష్ణ, బెల్లి సత్తయ్య, ఏఈ, చిట్యాల మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి రామలింగ స్వామి, కోశాధికారి యాదగిరి, సంఘ సభ్యులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 18 నుండి 22 వరకు జరుగు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించిబీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజయ్య మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. 10 నుండి సూర్యాపేట జిల్లాలో ఉన్న అన్ని మండల కేంద్రాల్లో నిరాహార దీక్షలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు జిల్లాఇన్చార్జిలు రాష్ట్ర,మండల, అధ్యక్షులు, మండల చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, బోడ వీరస్వామి మాదిగ, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టల మల్లేష్ మాదిగ, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొండమల్లపల్లి



పాముకాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గన్యా నాయక్ తండాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన రామావత్ దంజి లాల్‌నాయక్ (34) గురువారం రాత్రి ఇంటి ఆరు బయట నిద్రిస్తున్న సమయంలో సమయంలో తెల్లవారుజామున పాము కాటేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు దంజి లాల్‌నాయక్‌ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దస్రు నాయక్, దంజీలల్ పార్ధివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట సర్పంచులు రాములు నాయక్, భీమ్ సింగ్, రాము తదితరులున్నారు.

రుణమాఫీ ధ్రువీకరణ పత్రాలు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వ్యవసాయ రుణాలు పొందిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల వరకు చేసిన రుణమాఫీకి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను రుణమాఫీ పొందిన రైతులకు నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాంపల్లి పిఎసిఎస్ ద్వారా 316 మంది రైతులు ఒక కోటి 56 లక్షల 37, 313 రూపాయలు రుణాలు తీసుకున్నారు. ఇప్పటివరకు 156 మంది రైతులకు 72 లక్షల 41,363 రూపాయలు రుణమాఫీ రావడం జరిగిందని, రుణమాఫీ పొందిన రైతులకు మాఫీ ధృవీకరణ పత్రాలు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యాలయ సిబ్బంది పూల శ్రీరాములు, నితీష్, రైతులు పాల్గొన్నారు.

దాసరిగూడెంలో జ్వరాలపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ కథనానికి స్పందన

- రక్త నమూనాల సేకరణ..
- లార్వా దోమల 49 కేంద్రాల గుర్తిం పు
- జ్వరాలు అన్ని డెంగ్యూ జ్వరాలు కావు
- డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి
- డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి సందర్శన..



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని దాసరిగుడం గ్రామంలో విష జ్వరాలతో. డెంగ్యూ తో బాధపడుతున్న క్రమంలో నవ తెలంగాణ దినపత్రికలో శుక్రవారం దాసరిగుడంలో డెంగ్యూ కలకలం అనే శీర్షికతో రాసిన కథనానికి జిల్లా వైద్యాధికారులు డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి సారథ్యంలో,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి స్పందించి ఆ గ్రామంలో వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సందర్శించారు గ్రామంలో ప్రస్తుత పరిస్థితుల్ని పరిశీలించారు



జ్వరాలపై ఇంటింటి సర్వే, రక్త నమూనాల సేకరణ

దాసరి గూడెంలో విష జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్యను డెంగ్యూ వైరస్ వచ్చిన వారి సంఖ్యను తేల్చడానికి 260 గృహాలను 46 మంది సిబ్బంది పది బృందాలుగా ఏర్పడి ఇళ్లను సందర్శించి 15 మంది విష జ్వరాలు ఉన్నట్లు గుర్తించి రక్తనములను సేకరించారు. ఇద్దరికీ పాజిటివ్ ఉన్నట్లు తేల్చారు.

లార్వా దోమల 49 కేంద్రాల గుర్తింపు

గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి లార్వా దోమలు ఏర్పడడానికి కారకమైన 49 కేంద్రాలను గుర్తించారు. నిలువ ఉన్న నీటిని నిలువలను తొలగించి చెత్తకులను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లడం, పారిశుధ్యం పై అవగాహన కల్పించడం చేశారు.

జ్వరాలు అన్ని డెంగ్యూ జ్వరాలు కావు
డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి

వాతావరణ పరిస్థితులు మారుతున్న క్రమంలో పారిశుధ్య లోకంతో సహజంగా జ్వరాలు వస్తాయని చేరాలని జ్వరాలు అన్ని డెంగ్యూ జ్వరాలు కావని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు జ్వరాలు వచ్చినప్పుడు



భయం ఆందోళనకు గురికాకుండా వైద్యుల సూచనలతో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు.

• డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి సందర్శన..

దాసరి గూడెం గ్రామంలో పారిశుధ్య లోపించిందని డెంగ్యూ జ్వరాల బాధపడుతున్నట్లు వచ్చిన కథనంతో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రుద్రాక్ష దుర్గయ్య జిల్లా అధికారి వేమూరి ప్రభాకర్ రెడ్డి ఎంపీడీవో గుండుగోని యాదగిరి గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రామకృష్ణ, క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, మండల పంచాయతీ అధికారి, సత్యనారాయణ, పంచాయతీ అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

నవ తెలంగాణ -భువనగిరి

భువనగిరి పట్టణంలోని కిసాన్‌నగర్‌లో శుక్రవారం యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి.అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో హాత్ జోడో, బూత్ జోడో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వెలిమినేటి సురేష్, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ , రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ , అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ శాంతినగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కనకదుర్గ దేవాలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణాష్టమి ఉత్సవ సమితి సభ్యులు లిగుడిపాటి కోటయ్య, పొదిల వెంకన్న, నాగనబోయిన నాగరాజు మాట్లాడారు. పూజా కార్యక్రమం అనంతరం 2వేల మందికి కుందూరు రఘువీర్ రెడ్డి ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఊరేగింపు, ఉట్లు కొట్టే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పగిడి రామలింగయ్య ,చల్లా సోమ లింగయ్య, కంచుగట్ల లింగయ్య, నాగిన బోయిన వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన వెంకన్న , పెద్దబోయిన రామకృష్ణ, శివాజీ ,నాగరాజు, శరత్ గణేష్, మహేష్, బొలిగొర్ల సాయి, పొదిల నళిని, గుడిపాటి లలిత ,పార్వతి కృష్ణవేణి ,భవాని తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి : శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద శుక్రవారం ఉట్టి కొట్టే పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యాదవ చిన్నారులు ఉట్లు కొడుతుండగా గ్రామ ప్రజలు వేడుకను ఎంతో ఆనందంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభం విజయ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ ఎస్.కె అస్రాబీ చాంద్ పాషా, వార్డు సభ్యులు వేలాద్రి, రాజశేఖర్‌రెడ్డి, కొండయ్య, సత్తయ్య, హనుమంతు, గ్రామ ప్రముఖులు రాములు, రమేష్, శేఖర్, చక్రి, వెంకటయ్య సత్తయ్య, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

12న తపాలా సేవలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తపాలా శాఖ ఆధ్వర్యంలో సేవలపై డాక్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రాం ను ఈనెల 12న ఉదయం 10 గంటలకు పట్టణంలోని ప్రధాన తబలా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఏఎస్‌పి అధికారి కొండ భూమయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తపాలా కార్యాలయం లో అందించే సేవల వివరాలు, సేవల గురించి, పొదుపు ఖాతాలు, రికరింగ్ డిపాజిట్, టైం డిపాజిట్, సుకన్య సమృద్ధి యోజన, కిసాన్ వికాస్ పత్రం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, పిఎంఎస్ బివై, పిఎంజెజెబివై, తపాల జీవిత బీమాతో పాటు వివిధ రకాల సేవలపై సంపూర్ణ అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఐపిపిబి డిజిటల్ ఖాతాలతో పాటు ఆధార్ సేవలు కూడా అందిస్తామని, 399, 396 రూపాయల ప్రమాద బీమా పాలసీ చేయడం జరుగుతుందని తెలిపారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని చల్లూరు గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను మదర్ డెయిరీ డైరెక్టర్ ఆరకాల గాల్ రెడ్డి లబ్దిదారులు కర్క లక్ష్మి, చిగుళ్ల మీనమ్మ సట్ట మాధవిలకు శుక్రవారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఆర్ఐ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి. సామల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు డైరెక్టర్ గుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష కుంకుమార్చన

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసపు చివరి శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో లక్ష్మీ అమ్మవారికి ఘనంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి పంచామృతములతో తిరుమల సభను అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తదియారాధన అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ఆండాళ్ గోష్ఠి భక్త బృందం సభ్యులు, వేణుగోపాలాచార్యులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి వై శ్రీనివాసరెడ్డి వికాస తరంగిణి సభ్యులు బజ్జూరి కృష్ణయ్య గజ్జల రవీందర్ విజయ్ కుమార్ తడకమళ్ళ అరుణమ్మ జ్ఞాన కుమారి జ్యోతి సుభాషిని ఉల్లెందుల అరుణ లక్ష్మీ అనసూయమ్మ,ఆలయఅర్చకులు శ్రీహరి ఆచార్యులు సంకర్షణాచార్యులు ఫణికుమార్ ఆచార్యులు, మరింగంటి ఉపేంద్ర ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.